Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 147 పేజీలు 8 వెల : 5 గురువారం 04 డిసెంబర్ 2025






## శ్రీశైలంలో శివస్వాములక ఉచిత దర్శనం

7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్పర్శ దర్శనాలు రద్దు



# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు.

- ఇప్పటికే 60వేల ఉద్యోగాలు భర్తీ చేసాం
- హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు
- తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం
- ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం
- రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- సమర్థులనే సర్పంచ్‌లుగా ఎన్నుకోండి
- హుస్నాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం.. అమలు చేస్తున్నాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపాం. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారకు కలుపుతాం. పెన్నా వరకూ తీసుకెళ్తాం. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నా. ఛార్జీలను పెంచకుండా న్యాయమైన విద్యుత్ సరఫరా చేస్తాం అని అన్నారు.



# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

- రైతన్నకు అండగా ఉండడమే మా విధానం
- నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు
- గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపి చూపాం
- విద్యుత్ ఛార్జీలు పెంచే ఆలోచన లేదు
- వైసిపి హయాంలో వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించారు
- నల్లజర్లలో రైతన్నా మీకోసంలో సిఎం చంద్రబాబు

కాకినాడ: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కనుక రైతుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. రైతన్నకు అండగా ఉంటామనేది మా మొదటి నినాదం అన్నారు..

మిగతా 2లో



## వివేకా హత్యపై సిబిఐ కోర్టులో సునీత కేసు

త్వరగా విచారణ జరపాలని వినతి



## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దురదృష్కరం

**వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలి: వైఎస్ షర్మిల**

అన్నదమ్ముల్లాంటి ఆంధ్ర-తెలంగాణ మధ్య మళ్లీ ప్రాంతీయ విద్వేషాలను నింపే ప్రయత్నం అంగీకారయోగ్యం కాదని ఆమె అన్నారు. సముద్రం నుంచి పైకివస్తున్న ఉప్పునీటి ప్రవాహం, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడం, దీర్ఘకాలిక శ్రద్ధ లేకపోవడం వల్ల లక్షల సంఖ్యలో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని ఆమె ఆరోపించారు



## కోకాపేటలో కాసులు కురిపిస్తున్న వేలం

హెచ్ఎండిఎ ఖాతాలో మరో వేయికోట్లు

## భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం



భూ భారతిని సమగ్రంగా తయారు చేశాం

ప్రజలు మెచ్చే విధంగా భూభారతి చట్టం

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా ఉండాలి

గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కమిటీల ఏర్పాటు

జనసేన ముఖ్యనేతల సమావేశంలో పవన్ దిశానిర్దేశం



మంగళగిరి: జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచాయతీల నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు అభివృద్ధిలో భాగం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రాంత అభివృద్ధిలో అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళ్దామన్నారు. జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగామన్నారు. గ్రామ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని తెలిపారు. అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారు పవన్ కల్యాణ్. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకంపై పవన్ పలు సూచనలు ఇచ్చారు. పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు అయిదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఆ సభ్యులు స్థానికంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.. ఆ కమిటీ పని తీరును మదింపు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకు సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యం, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా మొత్తం విభాగంలోని సభ్యులు చర్చించి పరిష్కరించాలని పార్టీ అధినేత పవన్ దిశానిర్దేశర చేశారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి.. 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉండాలని నిర్ణయించారు.

రియల్ వ్యాపారులకు అనుకూలంగా

# హిల్ట్ పాలసీ

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



**హైదరాబాద్** : క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ



సిద్దిపేట: రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళ్తున్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్ఆర్ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశువులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాధ్యత నాది. ఆనాడు సిద్దిపేట,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం. అని రేవంత్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని

వ్యాఖ్యానించారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలస్వతం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్ఆర్ఎస్పీ ఎలా ఉందో?.. బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలి. దేశంలో అత్యధికంగా వరిని పండించేది మన రాష్ట్రంలోనే. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అని చేసి చూపించింది మన ప్రభుత్వమే. రాష్ట్రంలో రైతుల కోసం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టాం. రాష్ట్రంలో వందలాది బస్సులకు ఆడబిడ్డలు యజమానులు అయ్యారు. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. రూ.22,500 కోట్లు పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాం. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యాయి. కానీ, హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చెయ్యం. త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని సీఎం ప్రకటించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 262.78 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ం÷ుఅ ఏర్పాటుతో పాటు రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే, రూ. 8.60 కోట్లతో ఖిం యూనిట్ ఆఫీస్ కు శంకుస్థాపన చేశారు. ఇక, రూ. 86 కోట్లతో హుస్నాబాద్ అర్బన్- కొత్తపల్లి ప్యాకేజీ-1లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. రూ. 58.91 కోట్లతో హుస్నాబాద్- అక్కన్నపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

# భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్: భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపర మైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. భూభారతి చట్టంతో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ధరణిని బీఆర్ఎస్ సర్కార్ విదేశీ సంస్థకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ పవర్లోకి వచ్చాక భూ భారతిని కేంద్ర సంస్థకు అప్పగించామన్నారు. భయంకరమైన ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో పడేశామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత నక్షల్లేని గ్రామాల్లో సర్వేలు చేసి భూధార్ కార్డులిస్తామని తెలిపారు. ధరణి వెబ్ సైట్ తో బీఆర్ఎస్ రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చిందన్నారు.ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్ఏలను నియమించామని తెలిపారు. 490మంది సర్వేయర్లకు లైసెన్సులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాట్ చేశామని తెలిపారు. రోవర్స్ కొనుగోలు చేసి సర్వేయర్లకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా కుప్ప కూల్చారని..తమ ప్రభుత్వం సరిచేస్తున్నామని వివరించారు. 59 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను అధునాతనంగా నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దురదృష్కరం

విజయవాడ: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోనసీమ కొబ్బరి చెట్ల నష్టానికి 'తెలంగాణ ప్రజల దిష్టి తగిలింది' అని చేసిన వ్యాఖ్యలను పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల మధ్య వైషమ్యాలను పెంచుతాయని, ఉప ముఖ్యమంత్రిగా

ఆయన బాధ్యతారాహిత్యాన్ని చూపుతున్నాయని పేర్కొన్నారు. పవన్ వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. పవన్ కళ్యాణ్ వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అన్నదమ్ముల్లాంటి ఆంధ్ర-తెలంగాణ మధ్య మళ్లీ ప్రాంతీయ విద్వేషాలను నింపే ప్రయత్నం అంగీకారయోగ్యం కాదని ఆమె అన్నారు. సముద్రం నుంచి పైకివస్తున్న ఉప్పునీటి ప్రవాహం, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడం, దీర్ఘకాలిక శ్రద్ధ లేకపోవడం వల్ల లక్షల సంఖ్యలో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని ఆమె ఆరోపించారు. అయితే, ప్రభుత్వ వైఫల్యాన్ని దిష్టి మీద రుద్దడం

సరికాదు అన్నారు. కొబ్బరి రైతులకు వెంటనే ఉపశమనం కల్పించాలి. కోనసీమ రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని.. ఉప్పునీటి ముప్పును నివారించేందుకు అత్యవసర చర్యలు తీసుకోవాలి. ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించాలి. రూ.3,500 కోట్లు కేటాయించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. కోనసీమ కొబ్బరి చెట్లపై కూటమి ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి అని షర్మిల పేర్కొన్నారు.

# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి



నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో సీఎం చంద్రబాబు బుధరం పర్యటించారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం.. అమలు చేస్తున్నాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపాం. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారకు కలుపుతాం. పెన్నా వరకూ తీసుకెళ్తాం. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నా. ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఈ సదర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై

ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో మంతరి అచ్చన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కోకాపేటలో కాసులు కురిపిస్తున్న వేలం

## హెచ్ఎండిఏ ఖాతాలో మరో వేయికోట్లు




హైదరాబాద్: కోకాపేట నియోపోలిస్ భూములకు మూడో విడత వేలం ప్రక్రియ ముగిసింది. బుధవారం ప్లాట్ నెంబర్ 19, 20లోని 8.04 ఎకరాలకు అధికారులు ఈ-వేలం నిర్వహించారు. ప్లాట్ నెంబర్ 19లో ఎకరానికి రూ.131 కోట్లు, ప్లాట్ నెంబర్ 20లో ఎకరం రూ.118 కోట్ల ధర పలికింది. 8.04 ఎకరాలకు హెచ్ఎండీఏకు రూ. వెయ్యి కోట్ల మేర ఆదాయం సమకూరింది. మొత్తం 3 విడతల్లో ఆరు ప్లాట్లలోని 27 ఎకరాలకు రూ.3,708 కోట్ల ఆదాయం లభించింది. ఈసారి మొత్తం 44 ఎకరాల భూమిని నాలుగు విడతల్లో హెచ్ఎండీఏ వేలం వస్తోంది. కోకాపేట గోల్డెన్ మైల్‌లోని 2 ఎకరాలు, మూసాపేటలోని 15 ఎకరాలకు డిసెంబర్ 5న ఈ-వేలం వేయనుంది.

# వివేకా హత్యపై సిబిఐ కోర్టులో సునీత కేసు

కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపాలని సీబీఐ కోర్టులో ఆయన కూతురు సునీతారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. సునీత దాఖలు చేసిన

పిటిషన్‌పై బుధవారం న్యాయస్థానం విచారణ చేసింది. ఈ క్రమంలో సునీత వేసిన పిటిషన్‌పై వాదనలు పూర్తి అవడంతో తీర్పును రిజర్వ్ చేసింది సీబీఐ కోర్టు. ఈ నెల 10వ తేదీన తీర్పు వెల్లడించనుంది సీబీఐ కోర్టు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు జరిపించేలా సీబీఐకు న్యాయస్థానం ఆదేశాలు ఇవ్వాలంటూ సునీత న్యాయవాదులు వాదనలు వినిపించారు. తన తండ్రి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపకపోతే అసలైన వ్యక్తులు తప్పించుకునే ప్రమాదం ఉందని పేర్కొన్నారు సునీత. ఇదే కేసులో సప్లమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసేలా సీబీఐకి ఆదేశాలు ఇవ్వాలని సీబీఐ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సునీత తరుపు న్యాయవాది. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు జరిపితే ఇప్పటివరకు వెలుగు చూడని సంచలన విషయాలు బయటకు వస్తాయని అభిప్రాయపడ్డారు సునీతారెడ్డి.

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం



న్యూఢిల్లీ: దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్ఆర్ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.

# పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రంగా స్పందించారు. ఎల్బీనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ బిడ్డలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేసిన కవిత, పవన్ కళ్యాణ్ మాత్రం ఆనాటి నుంచి ఇనాటి వరకు తెలంగాణకు వ్యతిరేకంగానే ఉన్నారని మండిపడ్డారు.

పవన్ కళ్యాణ్ తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతో కోనసీమ పాడైందని అనడంపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఏనాడూ దిష్టి పెట్టలేదు. కోనసీమ మాదిరిగా తెలంగాణ కావాలనుకున్నాం. తెలంగాణ బిడ్డల మనసు చాలా గొప్పది, మేము పెద్దగా ఆలోచిస్తాం అని ఆమె అన్నారు. తమ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్నా, ఎప్పుడు కూడా జై తెలంగాణ, జై ఆంధ్రా అనే తాము కోరుకున్నామని, తెలంగాణ ఎంత బాగుందో ఆంధ్రా కూడా అంతే బాగుండాలని ఆకాంక్షించామని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వాలని నేను పార్లమెంట్‌లో కూడా మాట్లాడాను. పక్కోడు బాగుంటే మా కళ్లు మండవు. పక్కోనిది గుంజుకోవాలనుకునే వాళ్లం కాదు. మేము బాగుండాలని కోరుకుంటాం కానీ, పక్కోడు చెడిపోవాలని అనుకోం. అలా అనుకొని ఉంటే తెలంగాణ ఉద్యమ స్వరూపం వేరేలా ఉండేది. మా బిడ్డలు ప్రాణాలు త్యాగం చేశారే తప్ప, ఒక్క పరాయి రాష్ట్రం వారి మీద కూడా చేయి ఎత్తలేదని కవిత వివరించారు. ఆనాడు సినిమా నటుడిగా మాట్లాడారు కానీ, ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అని, ఆయన మాటలు ఆంధ్రా ప్రజలకు ఆపాదిస్తారని కవిత హెచ్చరించారు. కనుక పవన్ కళ్యాణ్ జాగ్రత్తగా ఆలోచన చేసి మాట్లాడాలని ఆమె సూచించారు.

## ఏపీ అసెంబ్లీలో నేటి నుంచి రెండ్రోజుల పాటు జరగనున్న ప్రజాపద్దుల కమిటీ సమావేశంలో

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



ఎమ్మిగనూరు డిసెంబర్ 3 బుధవారం ఎమ్మెల్యే, పీఏసీ సభ్యులు డాక్టర్ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మీద సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, వాటి వివరాలు, ఖర్చులు పరిశీలించి ముఖ్యమైన వాటిని ప్రత్యేక శ్రద్ధతో పూర్తిచేయాలని చర్చించారు

## డిసెంబర్ 4న తిరుమలలో కార్తీక పర్వ దీపోత్సవం

**కార్తీక పౌర్ణమి గరుడ సేవ రద్దు**

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 03.**



తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 4వ తేదీన సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. కార్తీక పౌర్ణమినాడు శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తి అయిన తరువాత ఈ దీపోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రతి నెలా నిర్వహించే పౌర్ణమి గరుడ సేవను, సహస్ర దీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ సందర్భంగా సాయంత్రం 5 గంటల నుండి 8.30 గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారు. ఆ తర్వాత వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖర పడి, రాములవారి మేడ, ద్వార పాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి, కల్యాణ మండపం, సభ అర, తాళ్లపాక అర, భాష్యకారుల సన్నిధి, యోగ నరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండి వాకిలి, ధ్వజస్తంభం, బలి పీఠం, క్షేత్ర పాలకుల సన్నిధి, తిరుమలరాయ మండపం, పూలబావి, రంగనాయక మండపం, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి వద్ద దీపాలను ఏర్పాటు చేస్తారు.

## కంబదహాల్లో కర్నూల్ డిఎల్డిఓ పర్యటన

**ఉత్తేజిత న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 03**



మండలంలోని కంబదహాల్ గ్రామంలో బుధవారం కర్నూల్ డిఎల్డిఓ లక్ష్మి పర్యటించారు. గ్రామస్తులు గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వర్తించడం లేదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేయగా, మండల డిప్యూటీ ఎంపీడీవో, గ్రామ అభివృద్ధి అధికారులతో, గ్రామంలోని వీధులను, పాఠశాలలను, డిఎల్డివో తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధిలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగాలని, చెత్త సేకరణ, నీటి వసతి, తదితర విషయాలపై జాగ్రత్త వహించాలని, పంచాయతీ అభివృద్ధి అధికారికి, గ్రామ సర్పంచ్ కు సూచించారు. అవసరమైతే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కొన్ని పనులను చేసుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, గ్రామ అభివృద్ధి అధికారి అభిషేక్, గ్రామ సర్పంచ్, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ చింతూలముని స్వామి జయంతి వేడుకలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




గోనెగండ్ల డిసెంబర్ 3 బుధవారం శ్రీ చింతలముని స్వామి పుట్టిన రోజు వేడుకలను రేపు ఉదయము 4 గంటల నుండి ప్రారంభమగును ఉదయం 4 గoll లకు తైలాభిషేకంఆకు పూజ, స్వామి వారి అలంకరణ ఉదయం 5 గంటలకునైవేద్యం సమర్పణఉదయం 6 గ,, మంగళహారతి ఉదయం 7 గంటలకు తీర్థ ప్రసాదం పంపిణి సాయంత్రం 5 గంటలకు పల్లకి అలంకరణ6 గంటలకు స్వామి వారి పల్లకి సేవ7 గంటలకు నైవేద్యం సమర్పణజరుగును కావున భక్తదులు విరివిగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చెయగలరని మనవి.

## తెలంగాణ గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 03**




తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారిని హైదరాబాద్ గవర్నర్ బంగ్లాలో బుధవారం మర్యాద పూర్వకంగా టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు కలిసారు.
ఈ సందర్భంగా గౌరవనీయులు గవర్నర్ గారిని స్వామి వారి శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలను టిటిడి ఛైర్మన్ అందించారు. టిటిడిలో భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు రుచికరంగా, నాణ్యంగా ఉన్నాయని, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు భేషుగ్గా ఉన్నాయని గవర్నర్ అభినందించారు. గౌరవనీయులు గవర్నర్ స్వరాష్ట్రమైన త్రిపురలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడును కోరారు. త్రిపురలో శ్రీవారి ఆలయానికి స్థలం కేటాయిస్తే ఆలయ నిర్మాణాన్ని టిటిడి చేపడుతుందని తెలిపారు.

## అండర్ బ్రిడ్జిల వద్ద వర్షపునీరు ఆగకుండా ఎప్పటికప్పుడు పంపింగ్ చేయండి.

**మ్యాన్ హెూల్స్ వద్ద బ్యారికేడ్స్ ఏర్పాటు చేయండి.**
**ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య.**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 03.**



దిత్వా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వలన అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలవకుండా మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు పంపింగ్ చేయాలని, మ్యాన్ హెూల్స్ ఉన్న బ్యారికేడ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తుండడంతో బుధవారం ఉదయం నగరంలో అండర్ బ్రిడ్జిలను, లోతట్టు ప్రాంతాలను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలించారు. నగరంలో ఎక్కడా త్రాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు చేపట్టాలని, ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించి, క్లోరినేషన్ చేయాలని తెలిపారు. చిన్న కాలువల్లో వర్షపు నీటితో పాటు కొట్టుకొచ్చిన చెత్త, మట్టి తొలగించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. కూలిపోయే స్థితిలో ఉన్న భవనాలను గుర్తించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తొలగించాలని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. 24 గంటలు కంట్రోల్ రూమ్ పనిచేయాలని, వచ్చిన పిర్యాదులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా 0877-2256766, 9000822909 నంబర్లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.లు మధు, మహేష్, తదితరులు ఉన్నారు.

## చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు వచ్చేంతవరకు పోరాటాలు విరమించేది లేదు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు డిసెంబర్ 3 బుధవారం 17వ రోజు నిరాహార దీక్షలలో కార్మికులు నిరసన: ఏఐటియుసి, ఐఎఫ్టియు
ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చేంతవరకు పోరాటాన్ని విరమించేది లేదని తాలూకా అధ్యక్షుడు వీరేష్ పట్టణ కార్యదర్శి విజయేంద్ర, ఐఎఫ్టియు నాయకులు రాజు తెలిపారు.
17వ రోజు దీక్షల సందర్భంగా దీక్షల శిబిరంలో ఉద్యోగాలు కల్పించాలని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు.
17 రోజుల నుండి కార్మికుల రోడ్డు మీద కూర్చుని వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని కాబట్టి తక్షణమే సంబంధిత అధికారులు చనిపోయిన కార్మికుల కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని వారి తక్షణమే సంబంధిత అధికారులు చనిపోయిన కార్మికుల కుటుంబాలను దృష్టిలో తక్షణమే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.
కాబట్టి మున్సిపల్ కమిషనర్ మరియు నియోజకవర్గ శాసనసభ్యులు వీరి సమస్యపై దృష్టి సారించి తక్షణమే వీరిని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ, ప్రతాప్, రాజు, భీమన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జవాబుదారీతనం కోసం ఆర్టిఏ చట్టం



నూతనంగా ఎన్నికైన ఫోరమ్ ఫర్ ఆర్టిఐ సభ్యులకు ఎమ్మిగనూరు మండల తాసిల్దార్ శేష ఫణి ,డిప్యూటీ తాసిల్దార్ వీరేంద్ర గౌడ్ చేతులమీదుగా ఫోరం ఫర్ ఆర్టీఐ కార్డులను జిల్లా అధ్యక్షుడు జైనుపోగు పెద్ద ఎల్లప్ప ఆధ్వర్యంలో అందజేశారు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు డిసెంబర్ 3**

బుధవారం,ఈ సందర్భంగా తాసిల్దార్ మరియు డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ మండల గ్రామీణ మరియు జిల్లాస్థాయిలో పాలనలో పారదర్శకత కోసం జవాబుదారీతనం కోసం ఆర్టిఏ చట్టం ఉపయోగించుకోవాలని అవసరమైన సమాచారం కోసం సంబంధిత కార్యాలయానికి దరఖాస్తు చేసి 30 రోజుల్లో సమాచారం పొందాలని అన్నారు .గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం ఆర్టిఐ చట్టం పైన అవగాహన కల్పించాల నినీతి నిజాయితీతో పనిచేయాలని సూచించారు ,ఈ కార్యక్రమ ంలో ఎమ్మిగనూరు మండల శాఖ అధ్యక్షుడు ఆవుల తిప్పన్న , ఎమ్మిగనూరు కాన్స్టెన్సీ అధ్యక్షులు ఆనందరావు, డాక్టర్ సలీం, డాక్టర్ అశోక్ కుమార్ ,వీర కుమార్, మహేష్ ,పురుషోత్తం ,భాస్కర్ ,ఈరన్న ,ఆనందు, శిఖామణి, , సి.ఎల్లప్ప ,నాగరాజు ,గురు ప్రసాద్ ,శాంతరాజు , తదితరులు పాల్గొన్నారు

## సి.బెళగల్ డిప్యూటీ ఎంపీడీఓగా షాషావలి



**ఉత్తేజిత న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 03**

సి.బెళగల్ మండలంలోని గ్రామ సచివాలయాల పర్యవేక్షణకు డిప్యూటీ ఎంపీడీఓ షాషావలి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఆదోని సబ్ డివిజన్ పంచాయతీరాజ్ పీఏయూలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహించేవారు. ఇటీవలే ప్రభుత్వం సచివాలయాల పర్య వేక్షణకు సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించి డిప్యూటీ ఎంపీడీఓలుగా నియమించింది. అందులో భాగంగా ఈయన సి.బెళగల్ డిప్యూటీ ఎంపీడీఓగా నియమితులయ్యారు. షాషావలి మాట్లాడుతూ గ్రామ సచివాలయాల పర్యవేక్షణలో, సచివాలయాల సిబ్బంది సమయపాలనను, వారి పనితీరును, పర్యవేక్షించుటలో తన వంతు కృషి చేస్తానని డిప్యూటీ ఎంపీడీఓ షాషావలి తెలిపారు.

## 61, 62 వార్డులలో ఇంటింటి సర్వే చేసిన

**:టీడీపీ నందికొట్కూరు అబ్జర్వర్ , ఏపీఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్- జి.నాగముని**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 3:**



ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ , తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు వార్డు అబ్జర్వర్- జి.నాగముని నందికొట్కూరు పట్టణం లో ఇంటింటి సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సర్వేలో భాగంగా ఈరోజు 61, 62 బూత్లలో టీడీపీ స్థానిక నాయకులను కలిసి, అక్కడి ఓటు బ్యాంక్ పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రతి వార్డులో పార్టీకి ఉన్న బలం, సమస్యలు, ఓటర్ల అభిప్రాయం వంటి అంశాలపై వివరాలు సేకరణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి వార్డు అబ్జర్వం ఏపీఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్- జి.నాగముని మాట్లాడుతూకొన్ని వార్డులలో ఓటింగ్ శాతం తక్కువగా ఉండడానికి కారణాలు వార్డు నాయకులతో తెలుసుకున్నామని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం ఓటు బ్యాంకును బలోపేతం చేసే విధానంపై వార్డు ఇంచార్జీలకు, నాయకులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ యల్లగౌడు(డోన్), నందికొట్కూరు పట్టణం బూత్ కన్వీనర్లు, బూతులు ఇన్చార్జీలు షాషా, సయ్యద్ శ్రీకాంత్ గౌడ్, భాస్కర్ రెడ్డి, భారత రెడ్డి, చిన్నరాజు శాంతరాజు, తదితర నందికొట్కూరు పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్బన్ 2.0 కింద మంజూరైన గృహాలను తనిఖీ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 3 :**



నందికొట్కూరు అర్బన్ లేఅవుట్ లను హౌసింగ్ పీడీ హరి గోపాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నాగరాజు మరియు హౌసింగ్ ఏఈ అరుణ్ కుమార్ లు ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీని సందర్శించి
ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీని సందర్శించి కాలనీలో ఇళ్ల నిర్మాణం కాకుండా మధ్యలో ఆగిన గృహాలను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తగు సూచన సలహాలు తెలియజేస్తూ మార్చి నాటికి తమ ఇల్లు పూర్తి చేసుకోవాల్సిందిగా తెలియపరిచినారు. సకాలంలో బిల్స్ కూడా త్వరగా పడుతున్నాయి.. అర్బన్ లోని 2.0 కింద మంజూరైన గృహాలను తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, వార్డు అమ్నిటీస్, మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహానరగంగా ఇక హైదరాబాద్

హైదరాబాద్:గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27 మున్సిపాలిటీల విలీనం ప్రక్రియ వేగవంతం అయింది. ఇప్పటికే ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ప్రత్యేక ఆదేశాలను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు రికార్డ్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా రికార్డ్స్ ప్రొఫార్మ రూపొందించాలని తెలిపారు. ఇక, 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితాను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ లో విలీనం అయ్యే 27 మున్సిపాలిటీలలో ఉన్న సిబ్బంది వివరాలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అత్యవసరంగా ఈ డేటాను కోరినట్లు కమిషనర్ లేఖలో స్పష్టం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్-1955లో వచ్చిన తాజా ఆర్డినెన్స్ల ఆధారంగా విస్తరణకు అనుమతి ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి నుంచి మొత్తం తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ జీహెచ్ఎంసీ పరిధిలో భాగం కానుంది. ఈ మేరకు కోర్ అర్బన్ రీజియన్ విస్తరణపై సీఎం రేవంత్రెడ్డి
సర్కార్ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. జీహెచ్ఎంసీని ఇప్పుడు రాష్ట్రంలోనే అతిపెద్ద అర్బన్ అడ్మినిస్ట్రేటివ్ యూనిట్గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వ సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితా విడుదల చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సభా హక్కుల ఉల్లంఘన ఇస్తే గట్టిగా జవాబిస్తా

**కుక్క వ్యవహారంపై రేణుకా చౌదరి ఘాటు స్పందన**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఫైర్బ్రాండ్ ఎంపీ రేణుకా చౌదరి తన కారులో ఒక కుక్కను తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి రావడం ఇటీవల సంచలనమైంది. ఎంపీలకు కల్పించిన హక్కులకు ఇది విరుద్ధమని బీజేపీ దీనిపై మండిపడగా, ఆమెపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టనున్నారనే ప్రచారం జరిగింది. దీనిపై పార్లమెంటు వెలుపల ఆమెను మీడియా బుధవారంనాడు ప్రశ్నించినప్పుడు ఆమె 'బౌ బౌ' అంటూ రియాక్షన్ ఇచ్చారు. 'ఇంతకంటే ఏమి చెప్పాలి? తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు చూద్దాం. సమస్య ఏముంది? అది వచ్చినప్పుడు గట్టి సమాధానమిస్తాను' అని చెప్పారు. పార్లమెంటు సమావేశాల రేణుకా చౌదరి కారులో ఒక శునకాన్ని తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి వచ్చారు. వెంటనే భద్రతా సిబ్బంది ఆ కుక్కను వెనక్కి పంపేశారు. తాను రోడ్డుపై వస్తున్నప్పుడు రెండు వాహనాలు ఢీకొని మధ్యలో కుక్కపిల్ల కనిపించిందని, అది గాయపడి ఉంటుందని భావించి కారులో తీసుకువచ్చానని, ఇక్కడకు వచ్చిన వెంటనే ఆ కుక్కను తన ఇంటికి పంపించేశానని చెప్పారు. ఇందులో సమస్య ఏముందని ప్రశ్నించారు. రేణుకా చౌదరి చర్యను బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ తప్పుపట్టడంతో ఆమె తిరిగి స్పందించారు.
కాలుష్యంతో జనం చనిపోతున్నారు. దానిపై ఎవరికీ ఎలాంటి బాధ లేదు. బీఎల్ఓలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల కుటుంబాలు అతలాకుతలమవుతున్నాయి. అయినా వాళ్లకు ఎలాంటి పట్టింపూ లేదు. కార్మిక చట్టాలు రుద్దుతున్నారు. సంచార్ సాథీ యాప్ బలవంతంగా మనపై రుద్దుతున్నారు. కానీ రేణుకా చౌదరి కుక్క అందరికీ ఆందోళనకరమైన విషయంగా కనిపిస్తోంది. ఇంతకంటే ఏమి చెప్పాలి? మూగజీవాలను నేను ప్రేమిస్తూనే ఉంటాను' అని అన్నారు. పార్లమెంటు ఆవరణలోకి కుక్కలు రాకూడదనే నిషేధం ఏదీ లేదని, అటల్ బిహారీ వాజ్పేయి కూడా ఒకసారి ఎద్దులబండిపై వచ్చారని గుర్తుచేశారు.

# ఆదోని ను జిల్లా గా ప్రకటించకపోతే ఉద్యమాలను ఉదృతం చేస్తాం: బిబి ఎస్ ఎస్.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఆదోని డిసెంబర్ 3 బుధవారం జిల్లాకై సాధన సమితి వారు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన బిబహుజన సమైక్య సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా బిఅమరేష్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఆదోని ప్రాంతాన్ని పాలకులు వివక్షకు గురిచేస్తూ బానిస ప్రాంతంగా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు, ఆదోని డివిజన్లో ఉండే ఐదు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో జిల్లా సాధనకై పోరాడి సాధించాలని కోరారు, లేనిపక్షంలో మూకుమ్మడిగా రాజీనామా చేసి ప్రజా ఉద్యమంలో భాగస్వాములు అవ్వాలని అన్నారు, బిఆదోని విజయనగర సామ్రాజ్యం నుండి గుర్తింపు ఉండే పట్టణమని గుర్తు చేశారు. ఇక్కడ నీళ్లు సమృద్ధిగా ఉన్న ప్రాజెక్టులు నిర్మాణం చేయలేకపోతున్నారని ఎద్దేవ చేశారు, ఆదోని పట్టణంలో ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తూ బడుగు బలహీన వర్గాలను మరింత పేదవారీగా చేశారని తెలిపారు. బివిద్యా, వైద్యం, ఉపాధి, పరిశ్రమలు రావాలంటే తక్షణమే ఆదోని ను జిల్లాగా ప్రకటించాలని అన్నారు. త్వరలో బహుజన సమైక్య సమితి ఆధ్వర్యంలో మండలాల వ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సమితి జేఏసీ దస్తగిరి నాయుడు, రామలింగప్ప బహుజన సమైక్య సమితి నాయకులు దేవపుత్ర, బోయ విజయుడు, ప్రసన్నకుమార్ మరియు వివిధ ప్రజాసంఘాలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం వారోత్సవాలు!

**మీకోసంఉత్తేజిత న్యూస్ సి బెళగల్ డిసెంబర్ 04**



మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ రైతన్న మీకోసం వర్క్ షాప్ ముఖ్యమంత్రి సూచనల మేరకు అన్ని జిల్లాలు 2025 నవంబర్ 24 నుండి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు మీకోసం వారోత్సవాలను నిర్వహించాయి. వ్యవసాయ మరియు అనుబంధ రంగాల బృందాలు సుమారు 48.73 లక్షల ఇళ్లను సందర్శించి రైతులతో సంభాషించాయి. వ్యక్తిగత సంభాషణల సమయంలో, రైతు సేవ కేంద్రాల సిబ్బంది ముఖ్యమంత్రి ఊహించిన 5 సూత్రాలు అంటే నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వ మద్దతును హైలైట్ చేశారు మరియు వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా పొందారు. చర్చల సందర్భంగా, బృందాలు జివిఏ పరంగా పైన పేర్కొన్న 5 సూత్రాల గురించి చర్చించాయి. రైతు మీకోసం వారోత్సవాలకు కొనసాగింపుగా, రైతు సేవ కేంద్రాల సిబ్బంది సమాచారాన్ని ఏకీకృతం చేసి, 2025-26 రబీ, 2026 ఖరీఫ్ మరియు 2026-27 రబీలకు రైతు సేవ కేంద్రాల వారీగా కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలి. ఈ విషయంలో,వర్క్ షాప్ కార్యాచరణ ప్రణాళికల అభివృద్ధిపై మాత్రమే కాకుండా, రైతు సేవ కేంద్రాల కేంద్రీకృత జివిఏ యొక్క మొత్తం పెరుగుదలను లక్ష్యంగా పెట్టుకున్నందున ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2025-26 రబీ, 2026 ఖరీఫ్ మరియు 2026-27 రబీ అనే మూడు సీజన్లకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంలో ప్రగతిశీల రైతులు, ఎఫ్‌పిఓలు మరియు స్వయం సహాయక సంఘాలను పాల్గొనేలా చేయడం. ఆ నిర్దిష్ట రైతు సేవ కేంద్రంకి పైన పేర్కొన్న ఐదు సూత్రాల వర్తింపు మరియు అమలు గురించి ఒక సమూహంగా చర్చించండి. అంతరాలను గుర్తించడానికి జాతీయ,రాష్ట్ర,జిల్లా మరియు మండలాలకు సంబంధించి కేంద్రీకృత రంగాల వారీగా జివిఏని విశ్లేషించండి మరియు అంతరాలను పరిష్కరించడానికి వ్యూహాలను రూపొందించింది రైతులకు నిరంతరం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు ఏఈఓలు విఏఏ ఆసిఫ్, ఎంపిఈఓలు రైతులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఉద్యోగస్తుల హాజరు పట్టిని పరిశీలించిన ఎంపీడీవో పుల్లయ్య

**నందవరం(ఉత్తేజిత న్యూస్)**



మండలం ముగతి గ్రామ పంచాయతీని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ వై పుల్లయ్య సందర్శించి సచివాలయంలో ఉద్యోగస్తుల హాజరు పట్టిని పరిశీలించి సకాలంలో హాజరు పట్టిలో సంతకం చేయని వారిని సమయానికి రానందువల్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి పద్ధతి మార్చుకోకపోతే మీపై కఠిన చర్యలు తీసుకొని పడునని సమయపాలన పాటించవలెనని తెలియజేశారు. తదనంతరం సచివాలయం ఎదురుగా ఉన్న ఆర్ డి యు యూనిట్ని పరిశీలించి త్వరలో సదర్ యూనిట్ ద్వారా ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించబడునని తెలియజేశారు తదనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రైమరీ స్థాయిలోనే విద్యార్థులకు సిలబస్ పట్ల అవగాహన కల్పించి పాఠ్యాంశాలు చక్కగా బోధించి పై తరగతులకు వెళ్ళినప్పుడు పై తరగతులలో కూడా బాగా రాణించే విధంగా కింది తరగతులలో మంచి పర్ఫీదు సబ్జెక్టులు పట్ల అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి మధ్యాహ్న భోజన సిబ్బందికి సూచనలు ఇచ్చి మెనూ ప్రకారం భోజనం సిద్ధపరచవలనని క్వాలిటీలో ఏమాత్రం తేడా వచ్చిన మీపై చర్యలు తీసుకోబడునని మీయొక్క ఏజెన్సీని రద్దు పరచడం జరుగుతుందని తెలియజేశారు. తదనంతరం గ్రామానికి మంజూరైన మినీ గోకులం 6 యూనిట్లను స్థానిక నాయకులతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాజీ జడ్పిటిసి నెంబరు ఈరన్న గౌడ్ ,సర్పంచ్ విరూపాక్షి ,మాజీ సర్పంచ్ , ప్రాథమిక స్కూలు ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప ,వారి సిబ్బంది, ఉపాధి హామీ పథకం ఏపీవో శ్రీనివాసులు, ఈసీ , టి ఏ , పంచాయతీ సెక్రెటరీ రవి , ఫీల్డ్ అసిస్టెంట్ కడుబురప్ప పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన లెదర్ సొసైటీ ఆస్తులను కాపాడి షేర్ హోల్డర్లకు న్యాయం చేయాలి.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు డిసెంబర్ 3 బుధవారం**



ఎమ్మిగనూరులో ఉన్న లెధర్ సొసైటీ షేర్ హోల్డర్ల ఆస్తులు కాపాడాలని ఈరోజు ఎమ్మిగనూరు పట్టణంలో లెదర్ సొసైటీ హోల్డర్లు రిలే నిరాహార దీక్షలకు శ్రీకారం చుట్టారు. ఈ రిలే నిరాహార దీక్షలను న్యూ లైఫ్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు సామెల్, మరియు డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు అజిత్ కుమార్ ఈ యొక్క దీక్షలను ప్రారంభించారు. ఈ యొక్క నిరాహార దీక్షలు ఈరోజు నుండి ఈ నెల 14 వరకు జరుగుతాయని చివరి రోజు వరకు మాకు న్యాయం జరగకుంటే తదుపరి భవిష్యత్ కార్యక్రమం ప్రకటించి ఆమరణ నిరాహార దీక్షల కు కూడా పూనుకుంటామని షేర్ హోల్డర్లు తెలియజేశారు. అన్యాక్రాంతమైన లె దర్ సొసైటీ ఆస్తులను కాపాడాలని అలాగే అసలైన షేర్ హోల్డర్లను అన్యాయం జరగకుండా చూడాలని ప్రభుత్వం తక్షణమే స్పందించి అసలైన షేర్ హోల్డర్ల పక్షాన నిలబడి న్యాయం చేయాలని బుధవారం నుండి సోమప్ప సర్కిల్లో నిరాహార దీక్షలకు కూర్చోవడం జరిగింది. ఇన్ని సంవత్సరాలు అప్పనంగా షేర్ హోల్డర్లు ఆస్తులను కాజేసిన బడా బాబులపై న్యాయపరంగా చర్యలు తీసుకొని శిక్షించాలని షేర్ హోల్డర్లు డిమాండ్ చేశారు.. చనిపోయిన షేర్ హోల్డర్ల చీరలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని అలాగే లెదర్ సొసైటీ ని అడ్డం పెట్టుకొని చీకటి వ్యాపారం ద్వారా భారీగా అవినీతి చేపట్టి డబ్బులు సంపాదించిన బడా బాబులపై చర్యలు తీసుకొని అక్రమ వ్యాపారం ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును తిరిగి అసలైన షేర్ హోల్డర్లకు తిరిగి ఇవ్వాలని దీక్షలకు కూర్చున్న షేర్ హోల్డర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రోజా ఆర్ట్స్ ఉసేని ,షేర్ హోల్డర్లు పాల్గొన్నారు..

## దివ్యాంగుల గొప్ప ఆలోచనల ముందు అంగవైకల్యం ఓడిపోతుంది - మండల విద్య అధికారి

### ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం :-

### దివ్యాంగులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసిన వ్యాపారి ప్రసాద్ శెట్టి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత**




గోనెగండ్ల డిసెంబర్ 3 బుధవారం మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రంలో ఐ ఈ ఆర్ టీ ఉపాధ్యాయులు అనురాధ, ఆది నారాయణమ్మ ఆధ్వర్యంలో వ్యాపారి ప్రసాద్ శెట్టి నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం రోజు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న మండల విద్య అధికారి రామాంజి నేయులు, పంచాయితీ కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగుల పట్ల సానుభూతి కాకుండా వారికి సమాన అవకాశాలు గౌరవప్రదమైన జీవనం కల్పించడంలో అందరూ సామజిక బాధ్యతగా వ్యవహరించాలని కోరారు, దివ్యాంగుల గొప్ప ఆలోచనల ముందు అంగవైకల్యం ఓడిపోతుందనీ వైకల్యం శరీరానికి మాత్రమే కానీ వారి ఆలోచనలకు కాదన్నారు, ఎందరో దివ్యాంగులు వారి ఆలోచనలను పదును పెట్టి గొప్ప ప్రతిభ సామర్థ్యాలు కనబరిచి పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారికి గుర్తింపు వచ్చేలా తల్లి తండ్రులు ప్రోత్సహించాలని తమ పిల్లలకు వైకల్యం ఉందని అంధకారంలో పెట్టొద్దన్నారు, మంచి విద్యను అందించి వారి మేధస్సును పదును పెట్టే అవకాశం కల్పించినపుడే వారిలో ఉన్న నైపుణ్యంతో ఆత్మవిశ్వాసం పెరిగి దివ్యాంగుల హక్కులతో గౌరవప్రదమైన జీవితం కలిగేలా వారిని సమాజంలో భాగం చేయాలని ఈరోజు గుర్తుచేస్తుందన్నారు, దాత వ్యాపారి ప్రసాద్ శెట్టి భవిత పాఠశాల దివ్యాంగులైన 25 మంది విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు, పంపిణీ చేసి ఉపాధ్యాయులకు , అతిథులకు శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గానిగ బాషా, కళాకారులు కరుణాకర్, గంజల్ల రంగా రెడ్డి, మాలిక్, సుభాన్, దివ్యాంగుల తల్లి తండ్రులు పాల్గొన్నారు,

# పత్తికొండ మండలంలో గ్రామ కార్యాచరణ ప్రణాళిక పై గ్రామ సభలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**






పత్తికొండ డిసెంబర్ 3 బుధవారం మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో, మండల వ్యవసాయ అధికారిగారు రాముడు సమన్వయంతో "రైతన్నా మీకోసం" కార్యాచరణ ప్రణాళిక గ్రామ సభలు నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వం సూచించిన ఐదు సూత్రాలపై రైతులకి అవగాహన కల్పించడం జరిగింది అలాగే వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో ప్రభుత్వం అందించే శాఖాపరమైన పథకాలపై రైతులకు వివరించడం జరిగింది అలాగే రైతులకి సాగు చేస్తున్న పంటలను మరియు ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలను ఎరువులను పనిముట్లని పండ్ల తోటల పెంపకాలు మరియు పశువులు కోళ్ల పెంపకాలపై రైతులకి వివరించడం జరిగింది రెవిన్యూ గ్రామం ప్రకారంగా గ్రామ భౌగోళిక సాగు విస్తీర్ణం పై మరియు సాగు చేస్తున్న పంటల వివరాలను 2025 26 రబీ కాలానికి మరియు 2026 27 ఖరీఫ్ రబీ కాలానికి రైతు సేవ కేంద్రం వారిగా కార్యాచరణ ప్రణాళిక అను తయారు చేయడం జరిగినది రైతులకి ఏకపంట కాకుండా మిశ్రమ పంటలను సాగు చేసే విధంగా మరియు ప్రత్యామ్నాయ పంటలను అధిక దిగుబడిచే పంటలను సాగు చేయాలని సూచించడం జరిగింది అలాగే రైతులకు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని మరియు తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి వచ్చే పంటలను ఎంచుకోవాలని తెలియజేయడం జరిగింది

ఉద్యాన శాఖ అందించే ఉల్లి పంట మిరప పంట టమాట వంటి కూరగాయల పెంపకం పై సబ్సిడీ ద్వారా ఇచ్చేటువంటి కలెక్షన్ సెంటర్లు మరియు కోల్డ్ స్టోరేజ్ లను మరియు ఉల్లి సాగు పై విత్తనం ఎంపికపై మరియు మార్కెట్ మొదలగు వాటిపైన జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజా కృష్ణారెడ్డి రైతులకు వివరించడం జరిగింది రైతులకి సబ్సిడీ ద్వారా స్ప్రింగ్ డ్రిప్పు వంటి ఉపయోగించుకోవాలని తెలియజేశారు అలాగేపశువైద్యాధికారిని మాట్లాడుతూ పాల ఉత్పత్తికి పాడి మరియు కోళ్ల మేకల పెంపకం మరియు గోకులం షెడ్ల పైన ప్రభుత్వం అందించే పథకాలను పై రైతులకు తెలియజేశారు వచ్చే సంవత్సర కాలానికి రైతులకి ప్రభుత్వం అందించే పథకాలపై సంబంధిత శాఖ అధికారులను సంప్రదిస్తే వారికి ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటి సబ్సిడీ పథకాలను అందజేసే విధంగా కార్యచరణ ప్రణాళిక లో చర్చించడం జరిగిందిఅలాగే ఈ కార్యక్రమంలో మన

రాష్ట్ర ముఖ్యమంత్రి మహానీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంగా రైతులకు వీక్షింపజేయడం జరిగింది. సభలో రబీ 2025, మరియు ఖరీఫ్ అండ్ రబీ 2026-27 సీజన్ల కార్యాచరణ ప్రణాళికపై చర్చిస్తూ, రైతుల నుండి విలువైన సూచనలు సేకరించడం జరిగింది. హొసూరు గ్రామంలో కార్యక్రమానికి పత్తికొండ మార్కెట్ యాడ్ చైర్మన్ మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాంబశివ రెడ్డి గ్రామ సర్పంచి ఎంపీటీసీల వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనాథ్ హాజరైనారు అలాగే అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలోని సర్పంచులు ఎంపీటీసీలు మరియు గ్రామ పెద్దలు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం..!

**- శ్రీశైలం బ్యాక్ వాటర్లో 62.50 లక్షల చేప పిల్లలు విడుదల.**

**- చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి డిసెంబర్ 3 -**

: 2025....రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. బుధవారం పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో శ్రీశైలం బ్యాక్ వాటర్లో 62.50లక్షలు చేపపిల్లలను ఎమ్మెల్యే వదిలారు. అనంతరం ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. మత్స్యకారుల ఆర్థిక ప్రగతికి ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతికి నూతన పథకాలు ప్రవేశపెడుతూ, వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మత్స్య సంపద పెంపొందించడం మత్స్యకారుల జీవితాల్లో వెలుగులతో కూడిన మార్పులు తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర జిల్లాలనుంచి మత్స్యకారులు వలస వచ్చి మత్స్య దోపిడీకి పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. అలివి, పట్టు వలలతో చేపల వేట కనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా బ్యాక్ వాటర్లో అనధికారికంగా బోటు నడిపరాదన్నారు. కార్యక్రమంలో సర్పంచి కూరాకుల రాజేశ్వరి, నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మత్స్య శాఖ జేడిఏ హిరా నాయక్, డిడి రంగ నాథ్ బాబు,తహసీల్దార్ శివరాముడు, ఎంపీడీఓ సుమిత్రమ్మ,ఎఫ్ డిఓ లు భరత్ లాల్ నాయక్, మద్దిలేటి, పాపన్న, టీడీపీ నాయకులు మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర రెడ్డి, లోకానంద రెడ్డి,ఎంపీటీసీ మోహన్, మత్స్య శాఖ జిల్లా. కమిటీ వైస్ చైర్మన్. శ్రీనివాసులు, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించారు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు డిసెంబర్ 3 బుధవారం**







మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక , సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ మరియు నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి సందర్శించారు. బి ప్రస్తుతం నాగరాజు చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని రేణుకమ్మ ఆకాంక్షించారు .నాగరాజు పార్టీ కోసం చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ, పూర్తిస్థాయి ఆరోగ్యంతో త్వరలోనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని, ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధికి తన సేవ కొనసాగించాలని ఆమె సూచించారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా నిలుస్తామని రేణుకమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్,పట్టణ అధ్యక్షులు కామర్ది నాగేశప్ప, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మధుబాబు, 2వ వార్డ్ కౌన్సిలర్ గడిగే అంపమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, కరే రాము, పట్టణ కార్యదర్శులు గుర్వ మాభాషా, జెరుబండి రగువీర, 2వ వార్డు ఇంచార్జ్ చంద్ర, 3వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లీ, 31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బసిరెడ్డి, బి.ఎన్. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# ఇన్వెస్టర్లను నిండా ముంచిన రిలయన్స్, ఎస్‌బీఐ షేర్లు..



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కిందటి వారం భారీ నష్టాల్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. భారీ కరెక్షన్‌కు గురయ్యాయి. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ స్టాక్స్ ధరలు భారీగా పెరగడం అనుమానాలకు తావిస్తుందని సెబీ ఛైర్‌పర్సన్ స్వయంగా చెప్పడం సహా ప్రాఫిట్ బుకింగ్ నేపథ్యంలో స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు భారీగా నష్టపోయారు. రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు. దీంతో స్టాక్ మార్కెట్లు గత వారం కరెక్షన్‌కు గురైన సంగతి తెలిసిందే. మరోవైపు అంతకుముందు స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్ఠాలకు చేరిన క్రమంలోనే ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) పాల్పడ్డారు. దీంతో పలు హెవీవెయిట్ షేర్లు కిందటి వారం భారీగా పతనమయ్యాయి. ఒక్క వారం వ్యవధిలోనే ఇన్వెస్టర్లకు భారీ నష్టం వాటిల్లింది. మార్కెట్ విలువ పరంగా భారత్‌లోని టాప్ 10 కంపెనీల్లో 5 కంపెనీల మార్కెట్ విలువనే ఏకంగా రూ. 2.23 లక్షల కోట్లు పతనమైంది. వీటిల్లో ఎక్కువగా భారత అపర కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎక్కువగా నష్టపోయింది. ఆ తర్వాత ప్రభుత్వ సంస్థలైన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నాయి. కిందటి వారం బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్ 1.99 శాతం లేదా 1475.96 పాయింట్లు పడిపోయింది. టాప్-10 కంపెనీల్లో నష్టపోయిన కంపెనీల జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంకు, ఎల్ఐసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా హిందుస్థాన్ యూనిలివర్ ఉన్నాయి. ఇదే సమయంలో మార్కెట్లు పతనమైనా.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, ఐటీసీ లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రమే అత్యధికంగా వారం వ్యవధిలో రూ. 81,763.35 కోట్ల మార్కెట్ క్యాప్ కోల్పోయింది. అంటే ఇన్వెస్టర్లు దీంట్లో పెట్టుబడులు పెట్టి ఇంత మొత్తం నష్టపోయారన్నమాట. ప్రస్తుతం ఎంక్యాప్ రూ. 19.19 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ. 63 వేల కోట్లు తగ్గి.. రూ. 5.84 లక్షల కోట్లకు దిగొచ్చింది. ఇక ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 50 వేల కోట్లు పతనమై ప్రస్తుతం రూ. 6.53 లక్షల కోట్లకు చేరింది. హిందుస్థాన్ యూనిలివర్ రూ. 21 వేల కోట్లు పడిపోయి రూ. 5.46 లక్షల కోట్లకు వచ్చింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ. 6 వేల కోట్లు తగ్గి రూ. 7.57 కోట్లకు చేరింది. వీటికి భిన్నంగా టీసీఎస్ మార్కెట్ విలువ రూ. 38 వేల కోట్లు పెరిగి రూ. 15.25 లక్షల కోట్లకు ఎంక్యాప్ చేరింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ. 11 వేల కోట్లు ఎగబాకి రూ. 6.89 లక్షల కోట్లకు చేరింది. ఐటీసీ మార్కెట్ విలువ రూ. 7 వేల కోట్లు పెరిగి రూ. 5.23 లక్షల కోట్లకు చేరింది. బ్యాంక్ మార్కెట్ క్యాప్ రూ. 4 వేల కోట్లు ఎగబాకి రూ. 11.03 లక్షల కోట్లకు చేరింది.

**రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు.**

# కాసులు కురిపించిన స్టాక్ ఇదే.. 10 వేలకు రూ. 6 లక్షల లాభం..



స్టాక్ మార్కెట్లలో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇచ్చే స్టాక్స్ చాలానే ఉంటాయి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే వారు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని పెట్టుబడులు పెడితే మంచి లాభాలు అందుకోవచ్చు. ఇక మల్టీబ్యాగర్ స్టాక్స్ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తాయి. అలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రూ. 10 వేల పెట్టుబడిని రూ. 6 లక్షలుగా మలిచింది. మీరు పెట్టుబడులు చేస్తున్నారా? దీని కోసం స్టాక్ మార్కెట్‌ను ఎంచుకుంటున్నారా? దలాల్ స్ట్రీట్‌లో ఇన్వెస్టర్ల సంపదను ఊహించని రీతిలో పెంచిన ఎన్నో స్టాక్స్ ఉన్నాయి. సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని ఇన్వెస్ట్ చేస్తేనే లాంగ్ టర్మ్‌లో మంచి లాభాలు అందుకోవచ్చు. ఆర్థిక నిపుణుల దగ్గర నుంచి సలహాలు తీసుకొని పెట్టుబడులు పెడితేనే రిస్క్ లేకుండా రిటర్న్స్ పొందే అవకాశం ఉంటుంది. కొన్ని స్టాక్స్ ఇటీవల కొంతకాలంగా పనితీరు బాగాలేకపోయినా లాంగ్ టర్మ్‌లో మాత్రం అద్భుతమైన రిటర్న్స్ ఇచ్చిన షేర్లు ఎన్నో మనం గమనించొచ్చు. అలాంటి ఒక 500 స్టాక్ గురించి చూద్దాం. దీంట్లో చిన్న మొత్తంలో పెట్టుబడి లక్షలుగా మారింది. అదే గ్లాస్‌కోట్ లిమిటెడ్. వివిధ పరిశ్రమల కోసం ఈ కంపెనీ గ్లాస్ లైన్డ్ ఎక్విప్‌మెంట్ సహా ఫిల్టర్లు, డ్రైయర్లు వంటి వాటి తయారీలో నిమగ్నమై ఉంది. గత పదేళ్లలో ఈ స్టాక్ ఏకంగా 6 వేల శాతం రిటర్న్స్ ఇచ్చింది. ఈ క్రమంలో రూ. లక్ష పెట్టుబడిని ఈ షేరు రూ. 60 లక్షలు చేసింది. అదే రూ. 10 వేల పెట్టుబడితో కూడా రూ. 6 లక్షల రిటర్న్స్ రావడం విశేషం అని చెప్పొచ్చు. ఈ షేరు కొంతకాలంగా మాత్రం నెగెటివ్‌లో ట్రేడవుతోంది. మార్కెట్లో ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 441.45 వద్ద ఉండగా.. నెల వ్యవధిలో 14 శాతం తగ్గింది. 6 నెలల్లో 25 శాతం పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూసినట్లయితే 17 శాతానికిపైగా దిగొచ్చింది. ఏడాది కాలంలో కూడా 15 శాతం పతనమైంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 3.01 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 698.40 కాగా.. కనిష్ట ధర రూ. 436.80 వద్ద ఉంది. ఆగ్రోకెమికల్స్, స్పెషాలిటీ కెమికల్స్, డైస్, పిగ్మెంట్స్, ఏపీఐ, ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ వంటి రంగాల్లో ఈ కంపెనీ కస్టమర్లు ఉన్నారు. ఇక షేర్‌హోల్డింగ్ ప్యాటర్న్ ప్రకారం ఎక్స్ఛేంజీల్లో ఉన్న సమాచారం మేరకు ప్రమోటర్ల దగ్గరే అత్యధికంగా 67 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్ల వద్ద మిగతా 33 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్లలో మ్యూచువల్ ఫండ్ల వాటా 3.9 శాతం కాగా.. ఫారెన్ ఇన్వెస్టర్ల వాటా 4 శాతంగా ఉంది. ఇక 2023 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 11 శాతం పెరిగి రూ. 239 కోట్లుగా నమోదైంది. ఇక నికర లాభం 12 శాతం ఎగబాకి రూ. 28.7 కోట్లకు చేరింది. ప్రస్తుతానికి ఈ స్టాక్ టార్గెట్ ప్రైస్‌ను బ్రోకరేజీ సంస్థలు పెంచుతున్నాయి.

# స్పెషల్ స్కీమ్ తెచ్చిన బ్యాంక్.. వారికి అత్యధికంగా 9 శాతం వడ్డీ..



**అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి.**

కొంతకాలంగా చాలా బ్యాంకులు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు ఎక్కువ వడ్డీ అందిస్తుంటే.. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇంకా ఎక్కువ వడ్డీనే ఆఫర్ చేస్తుండటం గమనించొచ్చు. ఇప్పుడు ఒక స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ స్పెషల్ డిపాజిట్ తీసుకురాగా.. దీనిపైనే అధిక వడ్డీ వస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2022 మార్చి నుంచి 2023 మే వరకు దాదాపు సంవత్సర కాలంలోనే రెపో రేట్లను భారీగా పెంచుకుంటూ పోయింది. అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి. ఇంకా స్పెషల్ స్కీమ్స్‌పై అంతకుమించి వడ్డీ పొందొచ్చు. మరోవైపు సాధారణ ప్రజలతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు ఎక్కువ వడ్డీ వస్తుంది. చాలా బ్యాంకుల్లో ఇది వారితో పోలిస్తే 50 బేసిస్ పాయింట్లు ఎక్కువే ఉంటుంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 15 నెలల కాలపరిమితితో ఒక ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిపై రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందిస్తుండగా.. అదే సీనియర్ సిటిజెన్లకు అయితే మరో 50 బేసిస్ పాయింట్లు ఎక్కువ చేసి 9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు బ్యాంక్ తాజాగా అధికారిక ప్రకటనలో వెల్లడించింది. రూ. 2 కోట్ల లోపు డిపాజిట్లపై ఇది వర్తిస్తుంది. స్వల్పకాలంలో డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆశించే వారి కోసం ఈ స్కీమ్ తీసుకొచ్చినట్లు బ్యాంక్ స్పష్టం చేసింది.

రూ. లక్ష డిపాజిట్ చేస్తే..

ఇక 15 నెలల వ్యవధిపై రూ. లక్ష డిపాజిట్ చేస్తే రెగ్యులర్ సిటిజెన్లకు 8.50 శాతం వడ్డీ రేటు ప్రకారం రూ. 10,253 వడ్డీ పొందుతారు. మొతం చేతికి 15 నెలల్లో రూ. 1,10,253 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే.. 9 శాతం వడ్డీ ప్రకారం 15 నెలల్లో రూ. లక్ష డిపాజిట్‌పై రూ. 10,853 వడ్డీ అందుతుంది. చేతికి మొత్తం రూ. 1,10,853 వస్తుంది. ప్లాటినా డిపాజిట్‌పై సీనియర్ సిటిజెన్లకు 9.20 శాతం వడ్డీ కింద రూ. 11,093 వడ్డీ వస్తుంది. 15 నెలల్లోనే లక్ష డిపాజిట్‌ను రూ. 1,11,093 చేసింది.

# యువరాణి కేట్ మిడిల్టన్ అదృశ్యం..



బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కొద్దిరోజులుగా బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు. దాంతో ఆమె చుట్టూ ఎన్నో కథనాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో ఆ ఊహాగానాలు మరింత బలపడ్డాయి. ఈ క్రమంలో విలియం వివాహేతర సంబంధంపై కథనాలు వైరల్‌గా మారాయి. కథనాల ప్రకారం.. బ్రిటన్ రాజవర్గాలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న కుటుంబంలో జన్మించిన సారా రోజ్ హాంచ్బరీతో అఫైర్ పెట్టుకున్నారు. బ్రిటన్ రాజకుటుంబంలో జరుగుతున్న పరిణామాలు వారి అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత కొద్ది రోజులుగా యువరాణి కేట్ మిడిల్టన్ బయట ప్రపంచానికి కనిపించడం లేదు. ఆమె అదృశ్యంపై రోజుకో ప్రచారం తెరపైకి వస్తోంది. పొత్తి కడుపులో సమస్యకు శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో ప్రకటించింది. ప్రస్తుతం ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారని, త్వరలోనే విధుల్లో పాల్గొంటారని తెలిపింది. కానీ, ఆమె బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆమె కోమాలో ఉన్నారని, మరొకరితో యువరాజు విలియం ప్రేమాయణం నడుపుతుండటమే అందుకు కారణమని.. ఇలా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో అవి మరింత తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో లండన్‌లోని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికాకు చెందిన న్యూయార్క్ పోస్ట్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. కేట్ మిడిల్టన్ వ్యవహారాలను చక్కబెట్టే చాలా మంది సీనియర్ సిబ్బందికి కొన్ని రోజులుగా ఆమె వివరాలేమీ తెలియడం లేదు. వాళ్లెవరూ ఇటీవల ఆమెను చూసిన, మాట్లాడిన సందర్భాలు లేవు. కెన్సింగ్టన్ ప్యాలెస్ ప్రకటన వచ్చే వరకు ఆమె సర్జరీ గురించీ వారికి తెలియదు. అసలేం జరుగుతుందో కొంత మందికి మాత్రమే తెలుసు. వారు మాత్రం నోరు విప్పడం లేదని, దీంతో అంతా అయోమయంగా ఉందని.. ఆందోళనకు గురిచేస్తోందని వారు అన్నట్టు న్యూయార్క్ పోస్ట్ కథనం తెలిపింది. కింగ్ ఛార్లెస్, ఆయన సతీమణి క్యామిల్లా మాత్రమే కేట్‌ను కలుస్తున్నా రని, ఆమె ఆరోగ్య పరిస్థితిని చాలా రహస్యంగా ఉంచుతున్నారని చెప్పినట్టు పేర్కొంది. మరోవైపు, ఆమె త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని అధికారిక వర్గాల ద్వారా తమకు సమాచారం ఉందని 'ది సండే టైమ్స్' వెల్లడించింది. ఆ సమయంలోనే తన ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ఆమె పంచుకునే అవకాశం ఉందని తెలిపింది. రాజకుటుంబం త్వరలో ఆమె ఫొటోను కూడా విడుదల చేయనున్నట్లు తెలు స్తోందని పేర్కొంది. తన విషయంలో వస్తున్న వదంతులు, ఊహాగానాలను పట్టించుకోకుండా ప్రస్తుతం కోలుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పింది. కేట్ లేదా విలియం తన వైద్య రికార్డులను బయటపెట్టాలనుకోవడం లేదని తెలిపింది.

# క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కి డ్యాన్స్ ఇరగదీసిన టీచర్..

తమ టీచర్ పుట్టిన రోజు కావడంతో పిల్లలు ఆమెను సర్‌ప్రైజ్ చేశారు. వేడుకలను నిర్వహించడంతో ఆమె చాలా సంతోషించింది. ఈ ఆనందంలో ఓ పాటకు పాదం కదిపింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తరగతి గదిలో ఓ టీచర్ ఐటమ్ సాంగ్‌కు డాన్స్ ఇరగదీసింది. టీచర్ డ్యాన్సు చేస్తుంటే.. విద్యార్థులు చప్పట్లు కొడుతూ ఆమెను ప్రోత్సహిస్తున్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ సినిమా బంటీ ఔర్ బబ్లీలో ఐశ్వర్య రాయ్ డ్యాన్సుచేసిన 'కజ్‌రారే' పాటకు టీచర్ నృత్యం చేస్తుండగా విద్యార్థులు ఆమెను ప్రోత్సహిస్తున్నారు. మధ్యలో ఆమె ఓ విద్యార్థి నుంచి ఎర్రటి దుపట్టాను తీసుకొని మరింత హుషారుగా డాన్స్ చేశారు. క్లాసులో పిల్లలు తమ టీచర్ పుట్టినరోజు జరుపుతున్న సందర్భంగా ఆమె ఈ నృత్యం చేసినట్లు తెలుస్తోంది. క్లాస్‌రూమ్‌లోని బ్లాక్‌బోర్డ్‌పై 'హ్యాపీ బర్త్‌డే రష్మీ మేడమ్' అని రాసి ఉన్నట్లుగా వీడియోలో కనిపిస్తుంది. ఈ వీడియోను ఎక్స్‌లో పోస్టు చేయడంతో నెటిజన్లు మాత్రం భిన్నంగా స్పందిస్తున్నారు. ఓ నెటిజన్ స్పందిస్తూ 'సంప్రదాయాలు, విలువలకు ప్రాధాన్యమిచ్చే మన దేశంలో టీచర్ ఇలా క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కు డాన్స్ చేయడం సరికాదు' అని పోస్ట్ పెట్టాడు. మరొకరు మాత్రం ఇతరులు సంతోషంగా ఉంటే కొందరు చూడలేరని, ఆమె ఆనందంలో డ్యాన్స్ చేస్తుంది.. టీచర్ అయినంత మాత్రాన ఆమెకు డ్యాన్స్ చేసే అర్హత లేదా? అమ్మాయిలు చేసే ప్రతీ పనికి తీర్పులు ఇవ్వడమే ఇక్కడి వారి పని' అని మండిపడ్డారు. మరికొందరు స్పందిస్తూ ప్రజలు విశాల భావంతో ఉండాలని అభిప్రాయపడ్డారు. 2023 డిసెంబర్‌లో ప్రముఖ గజల్ పాట గులాబీ షరారాపై టీచర్ కాజల్ అసుదానీ తన విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న వీడియో వైరల్ అయింది.

# 58 ఏళ్ల వయసులో బిడ్డకు జన్మనిచ్చిన సిద్ధూ మూసేవాలా తల్లి



కాంగ్రెస్ నాయకుడు, పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా 2022 మే 29న హత్యకు గురయ్యాడు. ముఠాల మధ్య జరిగిన ఆధిపత్య పోరే ఆయన హత్యకు కారణమైనట్టు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. అయితే, అప్పట్లో ఈ హత్య దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. పెద్ద ఎత్తున సిద్ధూ మద్దతుదారులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. అయితే, ఒక్కడే కొడుకు కావడంతో మూసేవాలా తల్లిదండ్రులు.. ఎంతో కలత చెందారు. మళ్లీ తమ కొడుకు పట్టాలని కోరుకున్నారు. దాదాపు రెండేళ్ల కిందట దుండుగులు జరిపిన కాల్పుల్లో పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. స్నేహితులతో కలిసి కారులో వెళుతున్న సిద్ధూపై ప్రత్యర్థులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో సిద్ధూ అక్కడికక్కడే చనిపోయాడు. పంజాబ్‌తో పాటు దేశ విదేశాల్లో అభిమానులను సంపాదించుకున్న గాయకుడి హత్య అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆయన అభిమానులు వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి.. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిద్ధూ మూసేవాలా అలియాస్ శుభ్ దీప్ సింగ్ మళ్లీ పుట్టాడు. అవును 58ఏళ్ల వయసులో అతడి తల్లి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఒక్కగానొక్క కొడుకు హత్యకు గురవడంతో సిద్ధూ తల్లి 58 ఏళ్ల చరణ్ కౌర్ సాహసం చేశారు. ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చి.. బిడ్డను కన్నారు. ఈ విషయాన్ని సిద్ధూ తండ్రి బాల్కౌర్ సింగ్.. సోషల్ మీడియాలో తెలియజేశారు. ఒడిలో పసికందుతో బాల్కౌర్ సింగ్ పోస్టు చేసిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దేవుడి దయ, సిద్ధూ అభిమానుల ఆశీస్సులు, శ్రేయోభిలాషుల దీవెనలతో తమకు కొడుకు పుట్టాడని తన ఇన్ స్టాలో పోస్ట్ చేశారు. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. సిద్ధూ మూసేవాలా ఫొటో పక్కన ఒడిలో బాబుతో ఉన్న ఈ ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై సిద్ధూ అభిమానులు స్పందిస్తూ సంతోషంగా కామెంట్లు పెడుతున్నారు. సిద్ధూ భాయ్ మళ్లీ వచ్చాడంటూ సంబరపడిపోతున్నారు. ఇక, సిద్ధూ మూసేవాలా హత్య వెనుక కెనడాకు చెందిన గ్యాంగ్‌స్టర్ ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ముఠాల మధ్య ఉన్న శత్రుత్వమే దీనికి కారణమని పేర్కొన్నారు. గన్ కల్చర్, వివాదాస్పద సాహిత్యం, మతపరమైన మనోభావాలను కించపరచడం వంటి విమర్శలను సిద్ధూ ఎదుర్కొన్నాడు, ముఖ్యంగా సిక్కుల్లో గౌరవనీయమైన వ్యక్తి మై భాగో గురించి చేసిన వ్యాఖ్యలతో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొన్నారు.

# గుజరాత్ యూనివర్సిటీలో మూక దాడి..

గుజరాత్ విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి విదేశీ విద్యార్థులపై ఓ గుంపు దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలు కాగా.. వీరిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. దాడి ఘటనపై గుజరాత్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఆ రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ కావడంతో యూనివర్సిటీలో మసీదు లేకపోవడం వల్ల వీరంతా ఓ చోట చేరి నమాజ్ చేసుకుంటున్నారు. గుజరాత్ విశ్వవిద్యాలయంలోని హస్టల్‌లో మూక దాడి చోటుచేసుకుంది. ఈ దాడిలో ఐదుగురు విదేశీ విద్యార్థులు గాయపడ్డారు. శనివారం రాత్రి ఆఫ్రికా దేశాలు, అఫ్గనిస్థాన్‌బీ ఉజ్బెకిస్థాన్ చెందిన విద్యార్థులు నమాజ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై స్పందించిన గుజరాత్ హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. దర్యాప్తు పారదర్శకంగా సాగాలని, వీలైనంత త్వరగా నిందితులను అరెస్ట్ చేయాలని సూచించారు. అఫ్గన్ విద్యార్థి ఒకరు మాట్లాడుతూ... యూనివర్సిటీ ప్రాంగణంలో మసీదు లేకపోవడంతో హస్టల్‌లో మేమంతా చేరి నమాజ్ చేసుకుంటున్నామని చెప్పాడు. ఇంతలోనే కర్రలు, కత్తులతో ఓ గుంపు మాపై దాడి చేసి, ధ్వంసం చేసిందని ఆరోపించాడు. హాస్టల్ వద్ద సెక్యూరిటీ ఆ గుంపును ఆపడానికి ప్రయత్నించి విఫలమయ్యారని తెలిపాడు. హాస్టల్‌లో నమాజ్ చేసుకోడానికి ఎవరు అనుమతించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ముస్లింలకు వ్యతిరేకంగా నినాదాలు చేసినట్టు చెప్పారు.' గదుల్లో ఉన్నవారిపై దాడిచేసి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, బైక్‌లను ధ్వంసం చేశారు' అని మరో విద్యార్థి వాపోయాడు. ఈ ఘటనలో మొత్తం ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు ఆఫ్రికా దేశీయులు, అఫ్గన్, శ్రీలంక, తుర్కిమెనిస్థాన్ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. ఘటన జరిగిన అరగంట తర్వాత పోలీసులు వచ్చారని, వారిని చూసి అల్లరి మూక పారిపోయిందన్నారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్పించి, ఆయా దేశాల రాయబార కార్యాలయాలకు సమాచారం ఇచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధ్వంసమైన బైక్‌లు, ల్యాప్‌టాప్‌లు, చిందరవందరగా ఉన్న గదులు వీడియోల్లో కనిపిస్తోంది. అంతేకాదు, విదేశీ విద్యార్థులపై కొందరు రాళ్లు రువ్వుతూ, నోటికొచ్చినట్టు బూతులు మాట్లాడుతున్నారు. భయపడిపోతున్న విదేశీ విద్యార్థులు.. ఇది ఆమోదయోగ్యం కాదని భయంతో పరుగులు పెడుతుండటం వీడియోల్లో రికార్డయ్యింది. ఈ ఘటనపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు.


ఈ ఘటనపై ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఇది చాలా సిగ్గుచేటు.. ముస్లింలు తమ మతాన్ని శాంతియుతంగా ఆచరించినప్పుడే మీ భక్తి, మతపరమైన నినాదాలు బయటకు వస్తాయి. ముస్లింలను చూడగానే మీకు చెప్పలేనంత కోపం వచ్చినప్పుడు. సామూహిక రాడికలైజేషన్ కాకపోతే ఇది ఏమిటి? ఇది అమిత్ షా.. నరేంద్ర మోదీ సొంత రాష్ట్రంలో జరిగింది.. బలమైన సందేశం పంపడానికి వారు జోక్యం చేసుకుంటారా? నాకు ఊపిరి ఆడటం లేదు..ముస్లింల పట్ల వ్యతిరేకత, ద్వేషం భారతదేశం సద్భావనను నాశనం చేస్తోంది' అని ఆయన ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు.







# ఒక్క ఆసనం.. 5 లాభాలు..



యోగా, ప్రాణాయామం రెండు కూడా శరీరం, మనస్సుని బాగు చేస్తాయి. ఒత్తిడిని తగ్గించడమే కాకుండా అలసటని దూరం చేస్తాయి. అంతేకాదు, రెగ్యులర్‌గా చేస్తే చాలా సమస్యలు దూరమవుతాయి. అందులో మకరాసనం ఒకటి. మరి మకరాసనం వల్ల కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.


మకరాసనం.. మకరాసనం.. దీనినే క్రొకడైల్ పోజ్ అంటారు. ఇది చేయడం కూడా చాలా ఈజీ. దీనిని చేయడం వల్ల శరీరంలో ఒత్తిడి తగ్గుతుంది. శరీర పనితీరు మెరుగ్గా ఉంటుంది. దీనిని చేయడం వల్ల పిరుదులు, వీపు, కాళ్ళు, చేతుల కండరాలని సాగదీయడానికి బలంగా చేయడానికి సాయపడుతుంది. ఆస్తమాకి మందుగా.. మకరాసనం చేయడం వల్ల శ్వాస సమస్యలు దూరమవుతాయి. తేలిగ్గా ఊపిరితిత్తుల ద్వారా గాలి పీల్చుకోవచ్చు. దీని వల్ల ఆస్తమా వంటి సమస్యలు దూరమైపోతాయి. హాయిగా గాలిపీల్చిన ఫీలింగ్ వస్తుంది. ఈ. మకరాసనం చేస్తే శరీరం బలంగా మారుతుంద. రక్తప్రసరణ మెరుగవుతుంది. ముఖ్యంగా, వేళ్ళు, కాళ్ళకి రక్తసరఫరా మెరుగ్గా ఉంటుంది. దీంతో బాడీ హెల్దీగా మారుతుంది. మకరాసనం చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా అవుతుంది. మకరాసనం చేసినప్పుడు కడుపు, లోయర్ బ్యాక్‌పై ఒత్తిడి ఏర్పడి జీర్ణక్రియ మెరుగ్గా మారతుంది. ఈ ఆసనం రెగ్యులర్‌గా చేస్తే ఒత్తిడి తగ్గుతుంది. మనస్సు తేలిగ్గా మారుతుంది. రిలాక్స్ అయి ప్రశాంతంగా ఉంటుంది. దీంతో నిద్రలేమి సమస్యలు కూడా దూరమవుతాయి. వెన్నెముకకి..ఈ మకరాసనం సయాటిక, వీపు భాగంలోని డిస్క్‌లు జారిపోవడం, నడుము నొప్పి నుండి రిలాక్స్ అవ్వడానికి హెల్ప్ అవుతుంది. ఈ ఆసనాన్ని రెగ్యులర్‌గా చేస్తే వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. ఈ మకరాసనం వెన్నెముక నరాలని హెల్దీగా చేస్తుంది. ముందుగా నేలపై బోర్లా పడుకోండి. ఇప్పుడు చేతులు చాచి గడ్డంకిందకి తీసుకురండి. పాదాలను కొద్దిగా వెడల్పుగా పెట్టండి. కుడి అరచేతితో ఎడమ భుజాన్ని, ఎడమ అరచేతితో కుడి భుజాన్ని పట్టుకోండి. నెమ్మదిగా తలపైకి లేపి ఉండండి. తలకిందకి పెట్టి కాసేపు రిలాక్స్ అవ్వండి. గర్భిణీలు ఈ ఆసనం చేయకూడదు. మెడ, వెన్నెముక సమస్యలు ఉన్నవారు ముందుగా డాక్టర్‌ని సంప్రదించి ఈ ఆసనం చేయాలి. వెన్నెముక, ఎముకలకి సంబంధించి ఏదైనా సర్జరీ జరిగినవారు ఈ ఆసనం చేయకపోవడమే మంచిది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# బాస్మతి బియ్యం ఆరోగ్యానికి మంచిదేనా..



బాస్మతి బియ్యం.. చాలా మంది వీటితో బిర్యానీ, పలావ్ చేస్తుంటారు. ఈ బియ్యం తినడం మంచిదేనా తెలుసుకోండి.

ఏదైనా స్పెషల్‌గా తినాలంటే చాలా మంది బిర్యానీ, పలావ్ తింటారు. ఇవి నార్మల్ బియ్యం కంటే సన్నగా, పొడుగ్గా ఉంటుంది. అయితే, ఈ బియ్యంలో ఎక్కువగా డైటరీ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటాయి. బియ్యంలో ఎక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటాయి. బాస్మతి రైస్‌లో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. 50, 58 మధ్య గ్లైసెమిక్ లెవల్స్‌తో బాస్మతి బియ్యం తక్కువ నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచిక ఆహారం. బాస్మతి బియ్యంలో ఎక్కువ స్థాయిలో ఫైబర్ ఉంటుంది. డైటరీ ఫైబర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించొచ్చు. చర్మం, జుట్టుకి.. బాస్మతి బియ్యంలో ఆరోగ్యకరమైన చర్మం, జుట్టుని ప్రోత్సహించే పోషకాలు ఉన్నాయి. ఇందులోని బి విటమిన్స్, జింక్ మెరిసే చర్మం, ఆరోగ్యకరమైన జుట్టుకి హెల్ప్ చేస్తుంది.



గుండె ఆరోగ్యం.. బాస్మతి బియ్యంలో సహజంగా సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన హృదయనాళ పనితీరుకు దోహదం చేసే కార్డియో ప్రొటెక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీంతో గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

యాంటీ ఆక్సిడెంట్స్.. బాస్మతి రైస్‌లో విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి బాడీలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తుంది. కణాలను రక్షించడంలో, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని యాంటీ ఆక్సిడెంట్స్ కీ రోల్ పోషిస్తాయి.

జీర్ణక్రియకి మంచిది.. బాస్మతి బియ్యంలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ప్రేగు కదలికలని ప్రోత్సహించి మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది శరీరం నుండి వ్యర్థాలను జీర్ణం చేసి తొలగించడానికి, ముఖ్య పోషకాలను పొందడానికి హెల్ప్ చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు కూడా దూరమవుతాయి.

బరువు తగ్గడం.. బరువు తగ్గడంలో బాస్మతి బియ్యం హెల్ప్ చస్తాయి. బాస్మతి రైస్‌లోని ఫైబర్ బాడీలో నెమ్మదిగా కలిసిపోతుంది. దీంతో ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. రోజంతా తక్కువ తినడానికి హెల్ప్ చేస్తుంది. బాస్మతి బియ్యంలో తక్కువ కేలరీలు ఉంటాయి. కాబట్టి, బరువు తగ్గాలని ట్రై చేస్తే బాస్మతి రైస్ బెస్ట్ ఆప్షన్.




అలర్జీలు ఉండవు.. బాస్మతి బియ్యం తింటే ఎలాంటి అలర్జీలు ఉండవు. అలర్జీ ప్రతిచర్యలకు కారణమయ్యే అవకాశం తక్కువగా ఉంటుంది. కాబట్టి, ఎలాంటి ఇబ్బంది లేకుండా తినొచ్చు. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# బ్లాక్‌హెడ్స్ తగ్గాలంటే.. బొప్పాయితో ఇలా ..!



చాలామంది అమ్మాయిలు ఎదుర్కొనే సమస్యల్లో బ్లాక్ హెడ్స్ ఒకటి. ఎక్కువగా ముక్కు, గడ్డం దగ్గర, ఛాతీ భాగాలపై బ్లాక్‌హెడ్స్ వస్తూ ఉంటాయి. కాలుష్యం, ఒత్తిడి వంటి కారణాల వల్ల బ్లాక్‌హెడ్స్ ఏర్పడుతుంటాయి. బ్లాడ్‌హెడ్స్‌నూ దూరం చేసుకోవడానికి చాలా మంది ట్రీట్మెంట్స్ తీసుకుంటారు, క్లినిక్‌లకు, సెలూన్‌లకు వెళ_ంటారు. బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడానికి కొన్ని సహజమైన మార్గాలు సహాయపడతాయి. ఇంట్లోనే ఎలాంటి ఖర్చు లేకుండా.. ఈ సమస్యను పరిష్కరించవచ్చు.



ముల్తానీ మట్టి, కమల తొక్క.. ముల్తానీ మట్టి, కమల తొక్క పొడిని రోజ్ వాటర్‌తో కలిపి మిశ్రమంలా తయారు చేయండి. దీనితో సున్నితంగా ప్రభావిత ప్రాంతం వద్ద స్క్రబ్ చేయండి. ఆ తర్వాత 5 నుంచి 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత ముఖం చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోండి. ముల్తానీ మట్టి చర్మంలోని అధిక నూనెను పీల్చుకుంటుంది, కమల తొక్కల్లోని విటమిన్ సి. వారానికి రెండు సార్లు చేస్తే.. బ్లాక్‌హెడ్స్ మాయం అవుతాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా చేస్తాయి, చర్మాన్ని మృదువుగా మారుస్తాయి.





చక్కెర - బాదం నూనె.. అర కప్పు చక్కెరలో రెండు చెంచాల బాదం నూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి పట్టించి పావుగంట తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. వారంలో రెండుసార్లు ఇలా చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

తేనె-ఉప్పు.. తేనె, ఉప్పు, నిమ్మరసం మిక్స్ చేసి ముఖంపై స్క్రబ్ చేయాలి. దీన్ని 5 నిమిషాల పాటు ఆరనివ్వండి. నిమ్మరసం మోముపై మురికిని తొలగిస్తే ఉప్పు స్క్రబ్‌లా పనిచేస్తుంది. తేనె చర్మానికి పోషణనిచ్చి మెరిపిస్తుంది. అయిదు నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. వారంలో రెండుమూడుసార్లు చేస్తే సరి. బొప్పాయితో.. బాగా పండిన బొప్పాయి తీసుకొని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. అందులో పావుస్పూను శెనగపిండి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లాక్‌హెడ్స్ ఉన్నచోట అప్లై చేసి 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చొప్పున క్రమం తప్పకుండా చేయడం వల్ల బ్లాక్‌హెడ్స్ తొలగుతాయి. పచ్చిపాలు కొద్దిగా తీసుకొని వాటితో బ్లాక్‌హెడ్స్ ఉన్నచోట మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఈవిధంగా రోజూ క్రమం తప్పకుండా చేస్తే బ్లాక్‌హెడ్స్ తగ్గుముఖం పడతాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# చికెన్‌ని ఈజీగా చిన్న ముక్కలుగా చేయాలంటే ఇలా చేయండి..







చాలా మందికి వంట చేయడమంటే ఇష్టం. కొందరికీ వంట చేయడం ఇష్టమే. కానీ, త్వరగా అయిపోవాలి. ఇప్పుడున్న బిజీ షెడ్యూల్‌లో దేనికి టైమ్ ఉండదు. అందరిని అందుకునేలా ఉండాలంటే త్వరత్వరగా అన్ని పనులు చేసుకోవాలి. అందులో వంట కూడా ఒకటి. మరి అందుకోసం కొన్ని టిప్స్ పాటించాలి. అలాంటి టిప్స్ గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం.





ఉల్లిపాయలు కట్ చేసినప్పుడు.. అదే విధంగా, ప్రతి ఒక్కరు కూడా ఉల్లిపాయలు వాడుతుంటారు. వీటిని కట్ చేయడం, పొట్టు తీయడం కష్టంగా ఉంటుంది. అలా అనిపించినప్పుడు ఉల్లిపాయ మొదలు చివర కట్ చేసి కాసేపు గోరువెచ్చని నీటిలో వేయండి. ఆ తర్వాత కట్ చేయండి. పొట్టు ఈజీగా వస్తుంది. కట్ చేసినప్పుడు నీరు రాదు. కొత్తిమీరని తీయడం.. కొత్తిమీరని చాలా మంది వంటల్లో వాడుతుంటారు. అయితే, దీనిని కట్ చేయడం, ఆకులు తీయడం కష్టంగా ఉంటుంది. దీనికోసం ఓ చిల్లుల గిన్నె తీసుకుని అందులో కొత్తిమీర కాడని పెట్టి లాగండి. కిందకి కాడ వస్తుంది. ఆకులు గిన్నెలో ఉండిపోతాయి. గుడ్లు ఉడికిన తర్వాత వాటి పొట్టు తీయడం చాలా కష్టంగా ఉంటుంది. అయితే, దీనిని ఈజీగా తీయాలంటే కొన్ని ఐస్ క్యూబ్స్ కలిపిన నీటిలో వేయండి. రెండు, మూడు నిమిషాల తర్వాత ఈ గుడ్డు పెంకులు ఈజీగా వచ్చేస్తాయి. చికెన్ బ్రెస్ట్ ఉడికించేందుకు.. చాలా మంది చికెన్ బ్రెస్ట్‌ని ఫ్రిజ్‌లో పెడతారు. దానిని కాసేపు పక్కన పెడుతుంటారు. కానీ, దానిని చల్లగా ఉన్నప్పుడే ముక్కలుముక్కలుగా కట్ చేయండి. దీనిని ఇలా వండితే త్వరగా ఉడుకుతుంది. హ్యాపీగా ఇలా వండుకోవచ్చు. చిన్న చిన్నవే.. ఇలాంటి చిన్నచిన్న చిట్కాలు పాటించడం వల్ల త్వరగా పనులు అవుతాయి. వంట చేయాలన్నా ఇబ్బందిగా అనిపించదు. హ్యాపీగా వంట చేసుకోవచ్చు.


# పౌడర్‌తో స్నానం చేస్తే

స్నానం చేయడానికి చాలా మంది సబ్బుని వాడతారు. అయితే, ఈ సబ్బుల్లో కెమికల్స్ కలుస్తాయి. అలా కాకుండా ఇంట్లోనే నేచురల్‌గా సబ్బుని తయారు చేసి వాడితే మంచి రిజల్ట్స్ ఉంటాయి. ఇందుకోసం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. కొన్ని వస్తువులు అవసరమవుతాయి. అన్నీ కూడా ఇంట్లో దొరికేవే. మరి అవేంటో ఇప్పుడు చూద్దాం.

ముందు నుంచి పెసలతో చాలా మంది సున్నిపిండి తయారు చేసేవారు. కానీ, రాన్రాను దీనిని వాడడం మరిచిపోయారు. అయితే, ఇప్పుడు, ఈ బాత్ పౌడర్‌కి ముఖ్యంగా కావాల్సింది పెసలు. వీటిని బాగా ఫ్రై చేయాలి. చల్లారక వీటిని పొడిలా చేయాలి. కొద్దిగా రవ్వలా మిక్సీ పట్టండి.

తర్వాత ఓట్స్ కూడా తీసుకోండి. వీటిన బాగా రోస్ట్ చేయండి..చల్లారిన తర్వాత వీటిని కూడా పొడిలా చేయాలి. అయితే, ఇవి ఫ్లేవర్ లేని ప్లెయిన్ ఓట్స్ తీసుకోవాలి. వీటిని వాడడం వల్ల స్కిన్ మృదువుగా మారుతుంది.







ఇప్పుడు అందులో కొద్దిగా రోజ్ వాటర్ పౌడర్ కలపాలి. దీనిని మీరు ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. గులాబీ పూలని తీసుకుని వాటిని నీడలోనే ఆరబెట్టి పొడి చేయండి. ఇది కష్టమనుకుంటే ఆన్‌లైన్‌లో నేచురల్ పౌడర్ తీసుకోండి.

ఇప్పుడు రోజ్ వాటర్ తీసుకోండి. ఈ రోజ్ వాటర్‌ని కూడా మీరే తయారు చేసుకోవచ్చు. అయితే, ఈ రోజ్ వాటర్ తీసుకోండి.

ఇది ఎలాంటి వాసన లేకుండా ఉంటుందని ఫీల్ అవ్వొద్దు. ఇందులో కలిపేవన్నీ ఫ్రెష్‌గా ఉంటాయి. కాబట్టి, చక్కని స్మెల్ ఉంటుంది. ఇందులో జాస్మిన్ ఆయిల్ కూడా యాడ్ చేయొచ్చు.

ఉసిరి పొడిని కూడా వాడొచ్చు. ఇది చక్కని స్క్రబ్‌లా పనిచేస్తుంది. కాబట్టి కొద్దిగా ఉసిరిపొడి తీసుకోండి. ఇది గనుక ఆన్‌లైన్‌లో తీసుకుంటే నేచురల్‌ది తీసుకోవాలి.

ఇప్పుడు ఓ గిన్నె తీసుకుని అందులో కొద్దిగా పెసల పిండి, ఓట్స్ పౌడర్, జాస్మిన్ ఆయిల్, ఉసిరిపొడి, రోజ్ వాటర్ వేసి బాగా కలపాలి. దీనిని స్నానం చేసేటప్పుడు సబ్బులా వాడుకోవచ్చు. అయితే, ఆయిల్స్, రోజ్ వాటర్ కలిపిన స్క్రబ్‌ని ఫ్రిజ్‌లో పెడితే వారం మూడు నెలల వరకూ నిల్వ ఉంటుంది. అయితే, ఆయిల్స్ కలపని పొడిని 4 నుంచి 5 నెలల వరకూ వాడుకోవచ్చు.

# ఈ హెర్బ్‌తో ఇమ్యూనిటీ పెరుగుతుంది..!





రోజ్మేరీ.. సువాసనతో కూడిన అద్భుతమైన మూలిక, దీన్ని తరచుగా వంటకాలు, ఔషధాల్లో ఉపయోగిస్తుంటారు. ఇది మధ్యధరా ప్రాంతానికి చెందినది, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా దీని ఆదారణ పెరుగుతోంది. రోజ్మేరీలో అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. రోజ్మేరీ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుందని, జ్ఞాపకశక్తని, ఏకాగ్రతను పెంచుతుందని యాంటీఇన్ఫ్లమేటరీ, క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉంటాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. రోజ్మేరీని మన డైట్‌లో చేర్చుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో ఈ స్టోరీలో చూద్దాం.?

అభిజ్ఞా పనితీరు మెరుగుపరుస్తుంది.. అభిజ్ఞా పనితీరు మెరుగుపరుస్తుంది.. రోజ్మేరీ జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరుస్తుందని అధ్యయనాలు గుర్తించాయి. ఇది వయస్సు-సంబంధిత అభిజ్ఞా క్షీణత ఉన్న విద్యార్థులకు, వృద్ధులకు ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీలో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గిస్తాయి. గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గించడానికి రోజ్మేరీ తోడ్పడుతుంది. రోజ్మేరీ సాంప్రదాయకంగా జీర్ణక్రియను మెరుగుపరచుకోవడానికి ఎక్కువగా వాడుతుంటారు. మీ డైట్‌లో రోజ్మేరీ చేర్చుకుంటే కడుపులో మంట, నొప్పి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు పరిష్కారం అవుతాయి. రోజ్మేరీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి కాపాడుతుంది. శ్వాసకోశను ఆరోగ్యంగా ఉంచుతుంది.. రోజ్మేరీలోని ముఖ్యమైన నూనెలు ఎక్స్‌పెక్టరెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి దగ్గు, జలుబు, శ్వాసకోశంలో శ్లేష్మాన్ని వదిలిచడానికి, రద్దీని తగ్గించడానికి తోడ్పడతాయి. రోజ్మేరీలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. ఇది బ్యాక్టీరియాతో పోరాడటానికి, ఇన్ఫెక్షన్లు నిరోధించడానికి తోడ్పడుతుంది.

రోజ్మేరీ అద్భుతమైన సువాసన.. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. రోజ్మెరీ టీ తీసుకున్నా, వంటలో చేర్చుకున్నా.. ఆందోళన, నిరాశ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది.

చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.. రోజ్మేరీ ఆయిల్‌లో యాంటీమైక్రోబయల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఈ గుణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తోడ్పడతాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా అడ్డుకుంటాయి.

రోజ్మేరీని మీ ఆహారంలో చేర్చుకుంటే.. కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ముప్పు తగ్గుతుందని అధ్యయనాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా.. పెద్దప్రేగు, రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్లలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి సహాయపడుతుంది. అయితే, ఈ ప్రభావాలను నిర్ధారించడానికి మరిన్ని పరిశోధనలు అవసరం. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.



# ఏ ఫంక్షన్‌కైనా బావుంటాయ్

మనం ఎన్నో పండుగలు చేసుకుంటాం. ప్రతి సారి ఒకే హెయిర్ స్టైల్ అంటే బోర్ కొడుతుంది. కాబట్టి, ఒక్కోసారి ఒక్కో హెయిర్ స్టైల్ మిమ్మల్ని ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. అలాంటి హెయిర్ స్టైల్స్ గురించి తెలుసుకుందాం. జుట్టు మధ్యలో పాపిడి తీయండి. మొత్తం హెయిర్‌ని వెనక్కి తీసి రబ్బర్ బ్యాండ్‌తో టైట్ చేయాలి. రబ్బర్ వేసిన మొత్తం జుట్టుని రబ్బర్ బ్యాండ్ చుట్టూ తిప్పి కొప్పులా చేయాలి. ఈ కొప్పుని పూలు, అందమైన స్టోన్స్‌తో అలంకరించండి. అమ్మాయిలు చక్కగా క్యూట్‌గా కనిపించేందుకు ఈ హెయిర్ స్టైల్ కూడా బావుంటుంది. దీని కోసం జుట్టుని మధ్యలోకి పాపిట తీసి వదిలేసి ఒక్కోవైపు నుంచి తిప్పుతూ వెనక్కి తీసుకురావాలి. ఇలా వెనక్కి వచ్చిన తర్వాత అక్కడ పిన్స్ పెట్టి వదిలేయాలి. ఇది ఎలాంటి వారికైనా అందంగా కనిపిస్తుంది.



సాధారణంగా అందరూ జడని బిగుతుగా అల్లుతారు. కానీ, ఇప్పుడు చెప్పే హెయిర్ స్టైల్‌ని వదులుగా అల్లి పూలతో, పూసలతో అలంకరిస్తే జడ అందంగా కనిపిస్తుంది. ఇలా చేస్తే ఏ ఫంక్షన్‌లో అయినా బావుంటుంది. ఇది చాలా ఈజీగా వేసుకోవచ్చు. టైమ్ లేనప్పుడు దీనిని ట్రై చేయొచ్చు. ఈ హెయిర్ స్టైల్ సింపుల్‌గా ఉండడమే కాకుండా ఇబ్బంది లేకుండా ఉంటుంది. మొత్తం జుట్టుని పక్కకి దువ్వుకుని రబ్బరు బ్యాండ్ వేయాలి. రెగ్యులర్ పోనీ కంటే ఈ సైడ్ పోనిటెయిల్ చూడడానికి చాలా చక్కగా ఉంటుంది. వీటితో మీ ఫెస్టివ్ లుక్ వచ్చేస్తుంది. వీటిని మీరు కాలేజ్‌లో ఫంక్షన్స్, స్పెషల్ అకేషన్స్, పండుగలు ఇలాంటి స్పెషల్ పార్టీస్‌లో తళుక్కున మెరిసిపోవచ్చు.

# పార్లమెంటులో విపక్షం రచ్చ రాజకీయం !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నాంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ..మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం..ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్దకాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైప పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్ధంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢిల్లీ కాలుష్యంలో



కలిసి పోయాయి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షాలకు అభ్యంతరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండింటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యంగా సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచరగణానికి ఇది కూడా తెలియకపోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయా లి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి, తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయడం లేదంటే..రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పుచేసినట్లుగా భావించాలా? చనిపోయిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచుమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసాం..అని చెప్పుకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరోజే.. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉన్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయడం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభుత్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. అయినా ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది. చర్చలు జరిగితే వారి వ్యవహారం కూడా బయట పడుతుంది. అయితే చర్చల కోసం సక్రమమైన పద్ధతిలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించనంత కాలం రచ్చ సాగుతూనే ఉంటుంది.

# కర్నాటకలో బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు

## డికె ఇంటికి వచ్చి అల్పాహారం చేసిన సిద్దు

## అధిష్టానం కోరుకుంటే డికె సిఎం అవుతారని కామెంట్



బెంగళూరు: కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ ఊహాగానాల వేళ బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు తెరపైకి వచ్చాయి. సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారం వేళ రెండు రోజుల క్రితం సీఎం సిద్ధరామయ్య నివాసానికి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా ఇప్పుడు డీకే ఇంటికి సీఎం సిద్ధూ బ్రేక్‌ఫాస్ట్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన ఇంటికి వచ్చిన సీఎంకు డీకే ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లో పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది కర్ణాటకలో సీఎం సీటుపై రగడ కొనసాగుతున్న వేళ.. మరోసారి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. మంగళవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి సీఎం సిద్ధరామయ్య వెళ్లారు. అనంతరం డీకే శివకుమార్‌కు సీఎం పదవిపై సిద్ధరామయ్య మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం ఎప్పుడు ఆదేశిస్తే.. అప్పుడే డీకే సీఎం అవుతారన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలే పార్టీ ప్రధాన లక్ష్యమని ఇరువురు నేతలు పేర్కొన్నారు. అల్పాహారం అనంతరం డీకేతో అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, రైతుల సమస్యలు సహా పలు ఇతర విషయాలపైనా చర్చించినట్లు సిద్ధరామయ్య తెలిపారు. ఈ విషయాల్లో చర్చలు జరపడానికి పార్టీ హైకమాండ్ పిలిస్తే తాము ఇద్దరం దిల్లీకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంలోని నేతలంతా ఐక్యంగా ఉన్నామని.. రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి పని చేస్తున్నామన్నారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. డిసెంబర్ 8న కాంగ్రెస్ ఎంపీల సమావేశం నిర్వహించడానికి ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇటీవల డీకే శివకుమార్ సిద్ధరామయ్య నివాసానికి వెళ్లి.. అల్పాహారం చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఇరువురు మీడియాతో మాట్లాడుతూ.. నాయకత్వ మార్పుపై కొద్ది రోజులుగా అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. ఇందులోభాగంగానే నేడు మరోసారి డీకే నివాసంలో భేటీ అయ్యారు.

# గంజాయి డాన్ కామాక్షమ్మకు చెక్

## ఆమె ఐదు ఇళ్లను నేలమట్టం చేసిన జనం

నెల్లూరు: నెల్లూరులో సీపీఎం నేత హత్య కేసులో ప్రధాన నిందితురాలు, గంజాయి మాఫియా లేడి డాన్ కామాక్షమ్మకు చెందిన ఐదు ఇళ్లను మంగళవారం స్థానికులు నేలమట్టం చేశారు. నేరస్తులను పెంచి పోషించడంతోపాటు గంజాయి మాఫియా నడుపుతూ.. కామాక్షమ్మ తమను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందని ఈ సందర్భంగా స్థానికులు మండిపడ్డారు. తమ పిల్లలకు గంజాయి అలవాటు చేసి.. వారి జీవితాలతో చెలగాటం ఆడిందని వారు వాపోయారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై ఆమె అనుచరులు తీవ్రంగా దాడి చేయడమే కాకుండా హత్యాయత్నాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచలయ్య హత్య కేసులో కామాక్షమ్మతోపాటు ఇతర నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.స్థానిక ఆర్డీటీ కాలనీలో కూల్చివేసిన ఇళ్లలో కామాక్షమ్మ తన తల్లి సోదరులతో నివాసం ఉంటుంది. ఈ కాలనీలోని నివాసాలను కేంద్రంగా చేసుకుని ఆమె పలు అరాచకాలకు పాల్పడిందని స్థానికులు వివరించారు. సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో ప్రధాన నిందితులంతా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులేనని స్థానికులు వివరిస్తున్నారు. కొన్ని ఏళ్లుగా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులు ఇక్కడే ఉంటూ.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా వీరంతా.. యువతకు గంజాయి అలవాటు చేసి తమ నేర సామ్రాజ్యాన్ని విస్తరించారని పేర్కొన్నారు. నేపథ్యంలో కామాక్షమ్మ, ఆమె మరిదితోపాటు పలువురు అనుచరులపై వివిధ నేరాల కింద పోలీసులు కేసులు నమోదు చేశారని స్థానికులు వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఆమె చేస్తున్న అరాచకాలు భరిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. దాంతో స్థానికులతోపాటు సీపీఎం నేతల ఆగ్రహం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. దాంతో కామాక్షమ్మతోపాటు అమె బంధువులు, అనుచరుల నివాసాలను స్థానికులు కూలగొట్టారు

# ఇమ్రాన్ పరిస్థితిపై ఆందోళన

## రోడ్డుపైకి వచ్చిన పార్టీ కార్యకర్తలు

## రావల్పిండిలో

## ఆందోళనలు..నిషేధాజ్ఞలు అమలు

లాహోర్: పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతి చెందినట్లు వస్తోన్న వార్తల నేపథ్యంలో పాక్‌లో ప్రజాందోళన మిన్నంటింది. ఇమ్రాన్ ఖాన్‌ను ఎందుకు దాస్తున్నారంటూ ప్రజలు రోడ్డెక్కింది ఆందోళనకు దిగారు. దీంతో రావల్పిండిలో తీవ్ర ఉద్రిక్త పరిస్తితులు ఏర్పడ్డాయి. అయితే ఇమ్రాన్ మృతిని ఆ దేశ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే ఇమ్రాన్‌ఖాన్‌ను చూసేందుకు ఆయన కుటుంబసభ్యులను అనుమతించకపోవడం, అతని ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. మంగళవారం మాజీ ప్రధానికి అనుకూలంగా భారీ ర్యాలీకి రంగం సిద్ధం చేశారు. ఆందోళనకారులను అడ్డుకొనేందుకు ప్రభుత్వం రావల్పిండిలో సెక్షన్ 144 విధించింది. ప్రజా భద్రత దృష్ట్యా బుధవారం వరకు అన్ని బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని గ్రూపులు రావల్పిండిలో శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ వెల్లడించింది. ఈ పరిణామాల వేళ ఇమ్రాన్‌ఖాన్ కుమారులు ఖాసీం, సులేమాన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ తండ్రి విషయంలో ఏదో జరగకూడనిది జరిగినట్లు అనుమానం వ్యక్తంచేశారు. ఆయన సురక్షితంగా ఉన్నారా, లేదా? ఆరోగ్యంగా ఉన్నారా, మరణించారా అనే విషయాలు వెల్లడించకుండా జైలు అధికారులు తమను మానసికంగా హింసిస్తున్నారన్నారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. తమ తండ్రిని చూసేందుకు అనుమతించట్లేదన్నారు.



ఆయన ఆరోగ్య పరిస్థితిపై తమకు ఎలాంటి సమాచారం అందట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత నెలన్నర రోజుల నుంచి ఆయనను ఎవరూ కలవకుండా 'డెత్ సెల్'లో ఒంటరిగా నిర్బంధించినట్లు వస్తున్న వార్తలు తమను ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఆయన మృతి చెందినట్లు సోషల్‌మీడియాలో ఒక్కసారిగా వదంతులు తెర పైకి వచ్చాయి. బలూచిస్థాన్ రెబల్స్‌కు చెందిన 'ఎక్స్' ఖాతాలో దీనికి సంబంధించిన పోస్ట్ చేసింది. పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసీమ్ మునీర్, నిఘా విభాగం ఐఎస్ఐ కలిసి ఆయన్ని హతమార్చినట్లు వార్తలు వస్తున్నాయని రాసుకొచ్చింది. అలాగే పలు మీడియా సంస్థలు కూడా దీనికి సంబంధించి వార్తలను ప్రచురించినట్లు సామాజిక మాధ్యమాల్లో పలువురు పోస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ సోదరీమణులు ఇటీవల జైలు వద్దకువెళ్లి ఆయనను కలిసేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అందుకు అనుమతించకుండా.. తమపై విచక్షణారహితంగా దాడి చేశారని వారు వాపోయారు. దీంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

## ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదిని మండిపడ్డ విపక్షం

## దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్

## అసవరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా

న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది.


సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. మరో ఎంపిప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు. అటు, డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికామ్ కూడా దీనిపై స్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల సైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా కీలక ప్రకటన చేశారు. స్మార్ట్‌ఫోన్ యూజర్లు తమ మొబైల్ నుంచి సంచార్ సాథీ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చుని చెప్పారు. ఆ యాప్ తప్పనిసరి కాదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇండియాలో స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే కంపెనీలకు ఇటీవల కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ కీలక ఆదేశాలు ఇచ్చింది. కచ్చితంగా స్మార్ట్‌ఫోన్లలో ప్రభుత్వ సంబంధిత సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేసి ఉంచాలని పేర్కొన్నది. ఆ ఆదేశాలను విపక్షాలు తప్పుపడుతున్నాయి. సంచార్ సాథీ యాప్ వల్ల గోపత్యకు భంగం కలిగే అవకాశాలు ఉన్నట్లు విమర్శలు చెబుతున్నారు. భారత్‌లో విక్రయించే అన్ని మొబైళ్లలో ప్రభుత్వం రూపొందించిన సైబర్ సెక్యూరిటీ యాప్ సంచార్ సాథీని డిఫాల్ట్‌గా అందించాలని కేంద్రం మొబైల్ తయారీ సంస్థలను ఆదేశించింది. దీనిపై సోమవారం రాత్రి పీఐబీ ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. ఈ ఆదేశాల అమలుకు 90 రోజుల గడువు ఇచ్చిన కేంద్రం.. దానికి సంబంధించి 120 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రెస్‌నోట్‌లో స్పష్టం చేసింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కేంద్రం వెనక్కి తగ్గింది. ఇది తప్పనిసరి కాదని వెల్లడించింది. ఆ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పింది. అయితే దేశాన్ని నియంతృత్వం వైపు తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ దుయ్యబట్టారు. ఫోన్లపై నిఘానో, సంచార్ సాథీ యాప్ విషయమో కాదు.. అన్ని అంశాల్లో వారి వైఖరి అలాగే ఉందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది పెగాసస్ ప్లస్‌ప్లస్. బిగ్ బ్రదర్ మన ఫోన్‌ను, మొత్తం మన ప్రైవేటు జీవితాన్ని స్వాధీనం చేసుకుంటాడని కాంగ్రెస్ నేత కార్తి చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే విపక్షాలు పార్లమెంట్ సమావేశాలకు అంతరాయం సృష్టించొద్దని, అన్ని అంశాలపైనా చర్చించేందుకు సిద్ధమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆ విమర్శలను తోసిపుచ్చారు. కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పందించారు. ఆ యాప్‌ను వాడాలనుకోకపోతే.. మొబైల్ ఫోన్ వినియోగదారులు దానిని తొలగించే ఆప్షన్ ఉందని వెల్లడించారు. మీరు దానిని కొనసాగించాలని అనుకుంటే.. మీ ఫోన్‌లో ఉంచుకోవచ్చు. డిలీట్ చేయాలనుకుంటే చేసేయొచ్చు. మీరు ఫోన్ కొనుగోలు చేసినప్పుడు ఎన్నో యాప్‌లు ముందుగానే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి. అవి వద్దనుకుంటే తొలగించుకుంటాం కదా. ఇది యూజర్ల రక్షణకు సంబంధించిన అంశం. ఇందులో తప్పనిసరి ఏమీ లేదు. మీరు రిజిస్టర్ కాకపోతే.. అది అచేతనంగా ఉండిపోతుంది. డిలీట్ కూడా చేసుకోవచ్చు. అయితే మోసం నుంచి తమను తాము రక్షించుకోవడానికి ఒక యాప్ ఉందని ప్రతిఒక్కరికీ తెలియదు. కాబట్టి ఆ సమాచారాన్ని వెల్లడి చేయడం ప్రభుత్వ బాధ్యత' అని మంత్రి వెల్లడించారు. ఫోన్ తయారీదారులకు ఆదేశాలు జారీ చేయడం వెనకగల కారణం ఇదేనన్న ఉద్దేశంలో సమాధానం ఇచ్చారు.

# పవన్ జీ క్షమాపణలు చెప్పండి

**లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్**

**సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక**

హైదరాబాద్: ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.




# పట్టాలకెక్కనున్న జై హనుమాన్

తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృందం నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్తే అవుతుంది. అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷-రెమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు. వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.





# మహారాణి నయన అడుగు పెట్టింది

నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేశారు. మంగళవారం నయన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సినిమాలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియో పంచుకున్నారు త్వరలోనే ఈ చిత్రం నుంచి మరిన్ని అప్‌డేట్స్ వస్తాయని వెల్లడించింది. నవంబర్ 26న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు తెలిపింది.




# త్వరలోనే ఉస్తాద్ భగత్ సింగ్ పూర్తి

**దర్శకుడు హరీష్ శంకర్ కీలక ప్రకటన**

గబ్బర్‌సింగ్ తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ , హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' కొన్ని సన్నివేశాలు మినహా ఈ చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తయింది. మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సాంగ్‌లో వింటేజ్ లుక్‌ను రివీల్ చేశారు. మళ్లీ ఇప్పటిదాకా సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ త్వరలోనే రిలీజ్ చేస్తామంటూ ఇటీవల టీమ్ చిన్న హింట్ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా దర్శకుడు హరీష్ శంకర్ అధికారికంగా వెల్లడించారు. అల్లరి నరేష్
హీరోగా నటించిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ గురించి అడగ్గా... 'చిన్న కరెక్షన్...

ఉస్తాద్ గురించి చిన్న న్యూస్ ఉండదు. పెద్ద న్యూస్ ఉంటుంది. డిసెంబరులో ఫస్ట్ సాంగ్ వస్తుంది. త్వరలోనే డేట్ చెబుతాం. డిసెంబర్ 31కి మీకు జోష్ వస్తుందందని చెప్పగా ఫ్యాన్స్ ఫుల్ జోష్ ఫీలయ్యారు. పవన్‌కల్యాణ్ సరసన రాశీఖన్నా, శ్రీలీల నాయికలుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల రాశీఖన్నా కూడా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. అలాగే పవన్‌కు

# రాజశేఖర్ సరసన మరోమారు రమ్యకృష్ణ





యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు. ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి ముద్దు గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది. రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్- రమ్యకృష్ణ జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి. 1998 తరువాత ఈ జంట మళ్లీ కలిసి కనిపించలేదు. దాదాపు 27 ఏళ్ళ తరువాత మరోసారి ఈ జంట ఈ రీమేక్ తో కలవనున్నారు. అప్పటి కెమిస్ట్రీ ఇప్పుడు కూడా వర్క్ అవుతూ అవుతుందని అంటున్నారు. మరి ఇందులో ఎంత నిజముంది అనేది తెలియాల్సి ఉంది.




# జక్కన్న వ్యాఖ్యలపై వానరసేన మండిపాటు

ఇటీవల హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'వారణాసి' సినిమా టైటిల్స్ గ్లింప్స్ వేడుకలో జక్కన్న చేసిన వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బతీశాయని రాష్ట్రీయ వానరసేన ఎస్ఎస్ రాజమౌళిపై సరూర్ నగర్ పోలీసుకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, రాజమౌళి పై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో ఎవరూ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ వానరసేన సంఘం సభ్యులు పోలీసులను కోరారు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన కార్యక్రమంలో సాంకేతిక సమస్య తలెత్తింది. రాజమౌళి బాధతో పాటు అసహనానికి గురయ్యారు. స్టేజి మీద ఆయన మాట్లాడుతూ.. 'నాకు దేవుడి మీద నమ్మకం లేదు. నా తండ్రి విజయేంద్రప్రసాద్ నాతో మాట్లాడుతూ.. 'టెన్షన్ పడకు. అంతా హనుమ చూసుకుంటాడు. వెనకుండి నడిపిస్తాడు' అన్నారు. కానీ, సాంకేతిక లోపం కారణంగా ఈవెంట్ ఆగినపుడు ఇలాగేనా నడిపించేది అని కోపం వచ్చింది. నా భార్య రమాకు హనుమాన్ అంటే చాలా ఇష్టం. కానీ, ఎందుకిలా అయిందని నాకు కోపం వచ్చింది' అని అన్నారు. ఇదిలా ఉండగా మరో చిక్కులో ఇరుక్కున్నారు రాజమౌళి. హనుమంతుడిపై చేసిన వ్యాఖ్యలు వివాదం కొనసాగుతుండగా 'వారణాసి' టైటిల్ పై ఫిల్మ్‌చాంబర్‌లో మరో నిర్మాత ఫిర్యాదు చేశారు. ఈ


# 'హిట్ 3' దొంగ సొంత టీమ్‌లో లేడు..



ఐబొమ్మ రవి హ్యాకింగ్ స్కెచ్! 'హిట్ 3' సినిమా థియేటర్లలోకి రావడానికి 18 గంటల ముందే, ఆ సినిమా 'ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ'తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది. 'ఐబొమ్మ' రవి అరెస్ట్ తర్వాత, అతని పైరసీ సామ్రాజ్యం గురించి ఒక్కొక్కటిగా షాకింగ్ విషయాలు బయటకు వస్తున్నాయి. ఇండస్ట్రీకి వందల కోట్లు నష్టం కలిగించాడని పోలీసులు చెబుతున్నా, అసలు ఇతను ఈ పైరసీని ఎలా నడిపించాడనేది పెద్ద మిస్టరీ. అయితే, నాని 'హిట్ 3' సినిమా విషయంలో జరిగిన ఒక సంఘటన, రవి టెక్నిక్ ఎంత డేంజరస్‌గా ఉందో బయటపెట్టింది. 'హిట్ 3' సినిమా థియేటర్లలోకి రావడానికి కొన్ని గంటల ముందే, ఆ సినిమా 'ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ'తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది. ఇది చూసి ఇండస్ట్రీ మొత్తం, ముఖ్యంగా నాని ప్రొడక్షన్ హౌస్ షాక్ అయింది. సినిమా ఇంకా థియేటర్లకే రాలేదు, ఓటీటీకి అసలే ఇవ్వలేదు.. మరి ఇంత క్లియర్ ప్రింట్, అదీ ఒరిజినల్ క్వాలిటీతో ఎలా బయటకు వెళ్లింది? అనే ప్రశ్న ఇండస్ట్రీలో అప్పట్లో బాగా వైరల్ అయ్యింది- చెట్టు పేరు ఆరంభం వరకే! సహజంగా ఇలా జరిగినప్పుడు, అందరి వేళ్లూ ప్రొడక్షన్ టీమ్ వైపే చూపిస్తాయి.

# ప్రకృతి అందాల నడుమ అందాల నేహా

'చిరుత' సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నేహా శర్మ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంటుందని అంతా భావించారు. చిరుత' సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నేహా శర్మ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంటుందని అంతా భావించారు. చిరుత సినిమా హిట్ కావడంతో బ్యాక్ టు బ్యాక్ పెద్ద హీరోల సినిమా ఆఫర్లు వస్తాయి అనుకున్నారు. కానీ నేహా శర్మ తప్పుడు అడుగుల కారణంగా కెరీర్ మొత్తం తలకిందులు అయిందనే వారు చాలామంది ఉన్నారు. చిరుత వంటి మంచి హిట్ మూవీ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని సినిమాలను ఎంపిక చేసుకుంటే తప్పకుండా పెద్ద సినిమా ఆఫర్లు వచ్చేవి. చిన్న సినిమాలకు ఓకే చెప్పడం, పెద్దగా ప్రాధాన్యత లేని సినిమాల్లో నటించడం వల్ల ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. టాలీవుడ్‌లోనే కాకుండా ఈమె ఇతర భాషల్లోనూ నటించింది. కానీ లక్ ఈమెకు కలిసి రాలేదు. కానీ అందంతో పాటు, ప్రతిభ ఉన్న కారణంగా ఇండస్ట్రీలో ఇప్పటికీ కొనసాగుతోంది. %ూశ్రీంశీ =ఖుం% - చెట్టు పేరు ఆరంభం వరకే! నేహా శర్మ అందాల ఆరబోత.. నేహా శర్మ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా 17 ఏళ్లు పూర్తి అవుతుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అవుతున్నా కూడా పాతికేళ్ల పడుచు అందం అన్నట్లుగా కనిపిస్తూ కవ్విస్తూ ఉంది.



Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.